

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

మంగళవారం,10 జూన్ 2025

8 పేజీలు

### విద్యా వ్యవస్థ బలోపేతానికి

# కూటమి ప్రభుత్వం కృషి





- ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 16,347 ఉపాధ్యాయుల పోస్టుల భర్తీ, 117 జీవో రద్దు
- ప్రతి ఏటా డీఎస్సీ నిర్వహణకు విద్యాశాఖ కసరత్తు
- ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా.. అభివృద్ధి దిశగా రాష్ట్రం అడుగులు
- షైనింగ్ స్టార్స్-2025 కార్యక్రమంలో మంత్రి నారాయణ

**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :** రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తూ విద్యారంగా బలోపేతానికి కృషి చేస్తుందని రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కాకినాడ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగూరి నారాయణ పేర్కొన్నారు. సోమవారం కాకినాడ టీటీడీ కళ్యాణ మండపంలో జిల్లా పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో పదో తరగతి, ఇంటర్మీడియెట్ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు ప్రతిభ అవార్డులకు సంబంధించిన షైనింగ్ స్టార్స్-2025 కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతులుగా రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కాకినాడ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగూరి నారాయణ.. జిల్లా కలెక్టర్ షణ్మోహన్, శాసనమండలి సభ్యులు కర్రి పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖరంబీ పెద్దాపురం, జగ్గంపేట, కాకినాడ పట్టణం, కాకినాడ రూరల్, ప్రత్తిపాడు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు నిమ్మకాయల చిన్నరాజప్ప, జ్యోతుల నెహ్రూ, వనమాడి కొండబాబు, పంతం నానాజీ, పరుపుల సత్యప్రభ, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ, మాజీ జడ్పీ చైర్మన్ జ్యోతుల నవీన్ తదితరులు హాజరై, పదో తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల క్రింద రూ.20 వేలు, మెడల్, ప్రసంశాపత్రాలను అందజేశారు.

ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జ్ మంత్రి నారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో విద్యా రంగం బలోపేతానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. ఇందులో బాగానే రాష్ట్రంలో అక్షరాస్యతను మెరుగుపరిచే లక్ష్యంతో విద్యార్థులకు ఇటువంటి ప్రోత్సాహకాలను అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆంధ్ర రాష్ట్రంలోని విద్యార్థులను పోటీ ప్రపంచంలో నిరదొక్కునేలా మంత్రి నారా లోకేష్ విద్యారంగంలో వినూత్న మార్పులు తీసుకువస్తున్నారని మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సైనింగ్ స్టార్స్ కార్యక్రమం కింద పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులను సత్కరించడం ద్వారా భవిష్యత్తు మరింత ఉన్నత స్థాయికి ఎదిగేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగ యువతను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర చరిత్రలో ఎన్నడు లేనివిధంగా 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. ఉపాధ్యాయులను ఎన్నో ఇబ్బందులకు గురిచేసిన 117 జీవోను కూడా ఎన్డీఏ ప్రభుత్వం రద్దు చేసినట్లు

- తరువాయి 2లో..

### విద్యారంగంలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన

## విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డుల ప్రధానోత్సవం..

-రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు
-జిల్లా మంత్రి కందుల దుర్గేష్





**ఉమ్మడిగోదావరిజిల్లాల సూర్యబ్యూరో :** విద్యకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ విద్యారంగాన్ని బలోపేతం చేయటమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా ఇన్చార్జి & జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు,పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్లు పేర్కొన్నారు. తూర్పుగోదావరి జిల్లాలో పదవ తరగతి, ఇంటర్మీడియట్లలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం సోమవారం శ్రీ త్యాగరాజు నారాయణ సేవా దాస సమితి హాల్లో వేడుకగా జిల్లా స్థాయి కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగాహాజరైన రాష్ట్ర జలవనరుల శాఖామంత్రి డా.నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ...కూటమి ప్రభుత్వం ఏర్పడినవాటి నుంచి విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. విద్యా రంగానికి అత్యధికంగా నిధులనుమంజూరు చేస్తూ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషిచేస్తోందని చెప్పారు. విద్య ఆస్తి లాగా వారసత్వంగా రాదని, శ్రద్ధతో నేర్చుకోవాలని చెప్పారు. పంచేకొద్దీపెరిగేదివిద్య మాత్రమేనని, అది మన నుంచి ఎవరూ దొంగిలించలేని ఒక అమూల్యమైన సంపదని ఆయనఅన్నారు.

- తరువాయి 2లో..

### ఆరోగ్య జీవన విధానానికి

# యోగా ఉపయోగకరం

- అవగాహన ర్యాలీ ప్రారంభించిన కలెక్టర్ మహేష్‌కుమార్




**అమలాపురం, మేజర్‌న్యూస్ :** ఆరోగ్యకర జీవన విధానానికి యోగ దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ తెలిపారు. ఈనెల 21వ తేదీ 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాస్థాయిలో స్థానిక కలెక్టరేట్ నుండి నల్ల వంతెన వరకు నిర్వహించిన యోగాపై అవగాహన ర్యాలీని సోమవారం స్థానిక కలెక్టరేట్ వద్ద జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలోని ప్రతి ఒక్కరు వయస్సుతో సంబంధం లేకుండా జీవన శైలిలో భాగంగా రోజువారీగా యోగాసనాలు ఆచరించి

- తరువాయి 2లో..

# యువత పరిశ్రమల స్థాపనకై ముందుకు రావాలి

- ప్రతి ఇంటికి ఒక పారిశ్రామికవేత్త రావాలి
- ఆలోచనతో రండి చేయూతనందిస్తాం
- ప్రభుత్వ ప్రోత్సాహకాలు సద్వినియోగం చేసుకోవాలి
- ఒక అడుగు ముందుకు వస్తే.. చేయూతనందించి.. పరిశ్రమ స్థాపనకు తోడ్పాటు అందిస్తాం..
- కోనసీమ స్టార్టప్ సమ్మిట్ సదస్సులో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్



**రామచంద్రపురం,మేజర్‌న్యూస్ :** యువత పరిశ్రమలు స్థాపించేందుకు ముందుకు రావాలని, అందుకు అవసరమైన ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలుసద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపునిచ్చారు. సోమవారం రామచంద్రపురంలోని విజయ్ ఫంక్షన్ హాల్ లో కోనసీమ స్టార్టప్ సమ్మిట్ పేరుతో జరిగిన స్కిల్ డెవలప్మెంట్, పరిశ్రమల స్థాపనపై జరిగిన అవగాహన సమావేశంలో మంత్రి సుభాష్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. నిరుద్యోగాన్ని నిర్మూలించి ఉపాధి అవకాశాలు పెంపొందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీలతో సూక్ష్మ,చిన్న,మధ్య తరహా పరిశ్రమల స్థాపనకు రుణాలు మంజూరు చేస్తుందని, ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. యువత ఉద్యోగాల కోసం కాకుండా ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలని ప్రోత్సహించారు. ఎమ్మెస్ఎంఈల

- తరువాయి 2లో..

### విద్యారంగంలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన

# విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డుల ప్రధానోత్సవం..

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రవ్యాప్తంగా 5,088 మందికి, తూర్పుగోదావరి జిల్లాలో 169 మందికి షైనింగ్ స్టార్స్ అవార్డులు ప్రదానం చేస్తున్నట్లు చెప్పారు. గతంలో ఉన్నత విద్య కోసం పొరుగు రాష్ట్రాలకు మన విద్యార్థులు తరలి వెళ్లే వారిని, ఈ పరిస్థితిని నివారించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒకేసారి 300 ఇంజినీరింగ్ కళాశాలలు ప్రారంభించారని చెప్పారు. సైబరాబాద్ ను సాఫ్ట్వేర్ కు పర్యాయపదంగా మార్చిన ఘనత ముఖ్యమంత్రి కే దక్కుతుందని చెప్పారు. మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి లోకేష్ ప్రతి విషయంలో దూరదృష్టి తో వ్యవహరిస్తున్నారని చెప్పారు. గత ప్రభుత్వం అందించిన ధర కంటే తక్కువ ధరకే నాణ్యమైన విద్యాసామాగ్రి అందజేస్తున్నట్లు తెలియజేశారు. ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీ కూడా చేస్తున్నట్లు చెప్పారు. తల్లికి వందనం పథకాన్ని ఈ విద్యా సంవత్సరం నుంచే ప్రారంభించనున్నామని తెలియజేశారు.

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ కమిషనర్ కేతన్ గార్గ్ మాట్లాడుతూ.. కఠోర శ్రమ, క్రమశిక్షణ విజయానికి అత్యంత అవసరమని చెప్పారు. అనేక రకాలైన ఉద్యోగ అవకాశాలు, వృత్తులు ఉన్నాయని వాటిపై అవగాహన పెంచుకోవాలని చెప్పారు. యు పి ఎస్ సి పరీక్షలలో వచ్చే ప్రశ్నలు అత్యంత కఠినంగా ఉంటాయి అనేది అపోహని, శరీరంలో రక్తం ఏ రంగులో ఉంటుంది అనే ప్రశ్న యుపిఎస్సి లో అడిగితే మనకు సమాధానం తెలిసినా ఎరుపు నిజం కాదేమో, ఇంత సులభమైనది ఇవ్వరు కదా అని వేరే సమాధానం ఎంచుకుంటామని, ఇలాంటివి జరగకుండా జాగ్రత్త పడాలని సూచించారు.కార్యక్రమానికి అధ్యక్షత వహించిన రాజమహేంద్రవరం అర్బన్ శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ.. విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేసే నేపథ్యంలో విద్యారంగంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చినట్లు చెప్పారు. విద్యార్థులకు ఆదర్శవంతమైన భావాలను నేర్పే దిశలో శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్, మధ్యాహ్నం భోజనం పథకానికి శ్రీమతి డొక్కా సీతమ్మ పేర్లను పెట్టినట్లు చెప్పారు.. ఉన్నత స్థాయిలో ఉన్న విద్యార్థులు, పుట్టిన ఊరు, కన్న తల్లిదండ్రులను మర్చిపోకుండా కృతజ్ఞత భావంతో ఉండాలని ఆయన తెలియజేశారు.అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో విద్యావ్యవస్థ దెబ్బతిందని చెప్పారు. “ఒక చెడ్డ వ్యక్తి చేయకూడని పనులు చేస్తూ, జీవితంలో ఒక మంచి గుణపాఠం నేర్పుతాడని” ఆల్బర్ట్ ఐన్స్టీన్ అన్నమాటలు గత ప్రభుత్వానికి సరిపోతాయని చెప్పారు. జాతీయ విద్యా విధానాన్ని అందిపుచ్చుకునే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని చెప్పారు. ఇకనుంచి ఏటా డీఎస్సీ నిర్వహిస్తామని మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి లోకేష్ చెప్పిన విషయాన్ని రామకృష్ణారెడ్డి గుర్తు చేశారు.రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ... పదవ తరగతి ఫలితాల్లో తూర్పుగోదావరి జిల్లా 23వ స్థానం నుంచి ఆరవ స్థానానికి ఎదగడం అభినందనీయమని అన్నారు. సాంఘిక సంక్షేమ, వెనుకబడిన తరగతుల సంక్షేమ పాఠశాలల్లో 90 శాతానికి పైగా ఫలితాలు వచ్చాయని, కానీ గిరిజన సంక్షేమ పాఠశాలల్లో ఇంకాపరిస్థితి మెరుగుపడాలని అన్నారు. రాజమహేంద్రవరం గ్రామీణ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ... తాము విద్యనభ్యసించే సమయంలో పాఠశాలలు, నల్లబల్లలు లేవని చెప్పారు. 1985లో ఎన్టీఆర్ ఆశ్రమ పాఠశాలలు ఏర్పాటు చేశారని చెప్పారు. కేంద్ర సర్వీసులలో తెలుగువారి శాతం తక్కువగా ఉందని, అఖిల భారత సర్వీసులో తెలుగు విద్యార్థులు చేరాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు ఉన్నాయని, ప్రైవేట్ పాఠశాలల్లో చేరి డబ్బు వృధా చేసుకోవద్దని హితవు చెప్పారు.శాసన పరిషత్ (మండలి) సభ్యులు సోము వీర్రాజు మాట్లాడుతూ... పాఠశాలల్లో తల్లిదండ్రుల కమిటీలను ఏర్పాటు చేసిన ఘనత నాటి ప్రధాని వాజ్ పేయి కి దక్కుతుందని చెప్పారు. ఆయన హయాంలో లో రాష్ట్రంలో 45 వేల పాఠశాలల్లో ఒకేసారి పేరెంట్ కమిటీ సమావేశాలు నిర్వహించారని, ఏకరూప దుస్తులు (యూనిఫామ్), మధ్యాహ్న భోజనం తో పాటు కంప్యూటర్ విద్య కూడా ప్రవేశపెట్టారని చెప్పారు. సమగ్ర శిక్ష అభియాన్ కింద ఏడాదికి 3500 కోట్లు చొప్పున 2000 సంవత్సరం నుంచి నేటి వరకు 75 వేల కోట్లు కేంద్రం ఇచ్చిందని చెప్పారు. మరుగుదొడ్ల నిర్వహణకు ప్రత్యేకంగా నిధులు ఇస్తున్నారని చెప్పారు. అవార్డులు పొందిన వారు విద్యా అంబాసిడర్లుగా ఉండాలని ఆకాంక్షించారు.రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కేఎస్ జవహర్ మాట్లాడుతూ... విద్యలో స్పర్ధ, వ్యాపారంలో వైరం ఉండాలని అన్నారు. విద్య ద్వారా సమానత్వం వస్తుందని చెప్పారు. నిడదవోలు ప్రభుత్వ కళాశాల విద్యార్థిని భావన సీఈసీ లో రాష్ట్రంలోనే ప్రథమ స్థానం సాధించిందని, అవార్డు గ్రహీతల్లో అమ్మాయిలు అధికంగా ఉన్నారని చెప్పారు. తొలుత మా తెలుగు తల్లికి మల్లెపూదండ ప్రార్థన గీతం ఆలపిస్తూ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ ఛైర్మన్ కుడిపూడి సత్తిబాబు, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు, రాజమండ్రి రెవిన్యూ డివిజనల్ అధికారి ఆర్. కృష్ణా నాయక్, కొవ్వూరు డివిజనల్ అధికారిణి ఆర్ సుస్మిత, జిల్లా పాఠశాల విద్యాశాఖ అధికారి కె. వాసుదేవరావు, పాఠశాల విద్య ప్రాంతీయ సంయుక్త సంచాలకులు జి నాగమణి, అవార్డు గ్రహీత విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు, పలువురు ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలపై రైతులకు అవగాహన

**పిఠాపురం, మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ద్వారా మే 29 నుండి ఈ నెల 12 వ తేదీ వరకు నిర్వహించబడుతున్న వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమాలలో భాగంగా సోమవారం పిఠాపురం మండలం రాపర్తి గ్రామ సచివాలయం నందు పిఠాపురం వ్యవసాయ శాఖ అధికారిణి పి.స్వాతి అధ్యక్షతన రాజమండ్రి ప్రిన్సిపాల్ శాస్త్రవేత్త ఎల్. కే.ప్రసాద్ ఆధ్వర్యంలో... రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన, ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన, ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ ఆఫ్ హార్టికల్చర్, వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి, రాష్ట్రీయ కృషి వికాసయోజన, పరంపరాగత్ కృషి వికాస యోజన, ఆయిల్ పామ్ మరియు నూనె గింజల ఉత్పత్తి పెంచడం, కిసాన్ క్రెడిట్ కార్డులు మొదలైన పల పథకాలపై రైతులకు అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో నాగేశ్వరరెడ్డి, రవీంద్ర, మండల వ్యవసాయ అధికారి ఏ. అచ్యుతరావు, హెచ్ ఓ శైలజ, విఏఏ లు రమ్యశైలి, తులసీరాం మరియు రైతులు పాల్గొన్నారు.

# విద్యా వ్యవస్థ బలోపేతానికి కూటమి ప్రభుత్వం కృషి

మొదటిపేజీ తరువాయి

మంత్రి తెలిపారు. అదేవిధంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో ఇక నుంచి ప్రతి ఏడాది డీఎస్సీ నిర్వహణకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి అపారమైన పరిపాలనా అనుభవంతో రాష్ట్రం అభివృద్ధి దశగా ముందుకు అడుగులు వేస్తుందని మంత్రి తెలిపారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖకు సంబంధించి పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థుల కోసం ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేసి పురస్కారాలు అందించడం గొప్ప అభినందనీయమన్నారు. షైనింగ్ స్టార్స్-2025 కింద జిల్లాలోని పదో తరగతి విద్యార్థులకు సంబంధించి అన్ని యాజమాన్యాల్లో మండలానికి ఆరుగురు చొప్పున జిల్లా వ్యాప్తంగా 132 మందిని, అదేవిధంగా ఇంటర్మీడియట్ విద్యార్థులకు సంబంధించి ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసి, మైనారిటీ, దివ్యాంగుల కేటగిరిలలో ఆయా గ్రూపులకు చెందిన 36 మంది మొత్తం 168 మందికి ప్రతిభ పురస్కారాలకు అత్యంత పారదర్శకంగా ఎంపిక చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. కాకినాడ పట్టణం శాసనసభ్యులు వనమాడి కొండబాబు మాట్లాడుతూ షైనింగ్ స్టార్స్ పురస్కారం అందుకుంటున్న విద్యార్థులందరూ భవిష్యత్తు తరానికి స్ఫూర్తిగా నిలుస్తారన్నారు. జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ రాష్ట్రంలో అక్షరాస్యతను పెంచే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ మాట్లాడుతూ భావిభారత పౌరులుగా ఉన్నత స్థాయికి చేరేందుకు ప్రతి విద్యార్థి కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం ద్వారా విద్యార్థులు ఎంతగానో ఇన్స్పైర్ అవుతారని డీసీసీబీ ఛైర్మన్ తుమ్మల రామస్వామి అన్నారు. పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ మాట్లాడుతూ తల్లిదండ్రుల కష్టాన్ని వృధా చేయకుండా వారి కలలను గౌరవిస్తూ విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. మాజీ జడ్పీ ఛైర్మన్ జ్యోతుల నవీన్ మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో నిలదొక్కుకునే విధంగా పుస్తక జ్ఞానంతో పాటు లోకజ్ఞానాన్ని విద్యార్థులు పెంపొందించుకోవాలన్నారు.కార్యక్రమంలో జేడీ సీఈవో లక్ష్మణరావు, జిల్లా పాఠశాల విద్యాశాఖ అధికారి పి.రమేష్, ఎస్ఎస్ఏ పీఓ పీ. వేణుగోపాల రావు, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ డీఐఈవో ఐ.శారద, డీవైఈవోలు, ఎంఈవోలు ఇతర అధికారులుపాల్గొన్నారు.

### ఆరోగ్య జీవన విధానానికి

# యోగా ఉపయోగకరం

మొదటిపేజీ తరువాయి

సంపూర్ణఆరోగ్యాన్నిపొంది ఆరోగ్యకర సమాజస్థాపన దిశగా పయనించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం భారతీయ వారసత్వ సంపద యోగాను ప్రతి ఒక్కరూ ఆచరించేందుకు మాసోత్సవాలను నిర్వహిస్తోందని, ఈయొక్క అవగాహనకార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని యోగ అభ్యసన ద్వారా మెరుగైన జీవనాన్ని గడపాలని సూచించారు. ఈనెల 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆర్డీవో కె.మాధవి మాట్లాడుతూ యోగా చరణతో దేహదారుఢ్యంతో పాటుగా మానసిక ఆరోగ్యం సొంతమవుతుంద న్నారు. ప్రజలకు యోగాను చేరువ చేసేందుకే యోగాంధ్ర కార్యక్రమం రూపొందించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ తమ జీవితంలో యోగానుభాగం చేసుకోవాలన్నారు. యోగాపై విస్తృత అవగాహన పెంపొందించి ప్రజల్లోనికి తీసుకువెళ్లాలన్నారు. ప్రజలు కూడా తమ జీవన శైలిలో యోగాను భాగంగా చేసుకుని జీవితాంతం అభ్యసిస్తూ మెరుగైన జీవనాన్ని గడపాలన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక మండల తాసిల్దార్ అశోక్ కుమార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి బాబ్జి రాజు, స్వయం సహాయక సంఘాల మహిళలు ఆయుష్, వైద్య బ్రహ్మా కుమారిస్, ఓం శాంతి మహిళలు పెద్ద ఎత్తున యోగాపై అవగాహన ర్యాలీలో పాల్గొని నినాదాలతో పుర జనులకు అవగాహన కల్పించారు.

## యువత పరిశ్రమల స్థాపనకై ముందుకు రావాలి

మొదటిపేజీ తరువాయి

ద్వారా పరిశ్రమలు ప్రారంభించాలనే ఆలోచన ఉండి ఒక్క అడుగు ముందుకు వస్తే.. పూర్తి సహకారం అందించి పరిశ్రమలు స్థాపించేందుకు పూర్తి సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. మహిళ పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తూ ఏడాదికి లక్ష 75 వేల మంది మహిళా పారిశ్రామిక వేత్తలను తయారు చేసే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఎలాంటి హామీ లేని రుణాలు లక్ష రూపాయల నుంచి కోటి రూపాయల వరకు రుణం పొందే అవకాశం ఉందన్నారు. రామచంద్రపురం నియోజవర్గంతో పాటు కోనసీమ జిల్లా పరిశ్రమల స్థాపనకు అనుకూలమైన పరిస్థితులు మెండుగా ఉన్నాయని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని వ్యాపారవేత్తలుగా మారాలని పిలుపునిచ్చారు. సీడాప్, ఎమ్మెస్ఎంఈ, ఫుడ్ ప్రాసెసింగ్ల ద్వారా సూచనలు, సలహాలు అందించి, బ్యాంకు రుణ సదుపాయం పొందే వరకు తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అలాగే ఎస్సీ,ఎస్టీ,బీసీలకు అందజేస్తున్న ప్రత్యేక రాయితీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎమ్మెస్ఎంఇ రాష్ట్ర ఛైర్మన్ శివశంకర్ మాట్లాడుతూ రానున్న 2030 నాటికి ప్రతి ఇంట్లో పారిశ్రామికవేత్త ఉండాలన్నది ప్రభుత్వ ఆశయమన్నారు. యువత వినూత్నంగా ఆలోచించి, జీవితంలో ఉన్నతంగా స్థిరపడేందుకు కృషి చేయాలన్నారు. సాధించగలననే పట్టుదల, ఆసక్తి ఉంటే అనుకున్నది సాధించగలరని ప్రోత్సహించారు. కోనసీమ జిల్లాలో ఎక్కువ పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగాన్ని నిర్మించాలనే పట్టుదలతో మంత్రి సుభాష్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఫ్లిప్‌కార్ట్ కంపెనీ డైరెక్టర్ డిప్పి వంకాని (ముంబై) మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు అనువైన ప్రాంతమని, ఇక్కడ తయారుచేసిన ప్రొడక్ట్ ఫ్లిప్‌కార్ట్ ద్వారా అమ్మకాలు చేసుకునేందుకు తమ వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఫ్లిప్‌కార్ట్‌లో సుమారు 6 కోట్ల మంది కస్టమర్లు ఉన్నారని, మీరు తయారు చేసిన ప్రొడక్ట్ మీరే స్వయంగా అమ్ముకునేలా వెసులుబాటు కల్పిస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలననే తపనతో మంత్రి సుభాష్ తమ ఫ్లిప్‌కార్ట్ కంపెనీను కోనసీమ సమ్మిట్‌కు ఆహ్వానించారని తెలిపారు. అనంతరం కోనసీమ సమ్మిట్‌పై రూపొందించిన బ్రోచర్ను మంత్రి సుభాష్, ఎమ్మెస్ఎంఈ ఛైర్మన్ శివశంకర్, వివిధ శాఖల జిల్లా అధికారుల సమక్షంలో ఆవిష్కరించారు. ఉత్సాహవంతులైన యువకులు, మహిళలు సమ సందేహాలను సమావేశంలో ప్రస్తావించగా, సంబంధిత జిల్లా అధికారులు వారి సమస్యలను నివృత్తి చేశారు. తొలుత కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో రామచంద్రపురం ఆర్డీవో అఖిల, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, పరిశ్రమల శాఖ జీఎం ప్రసాద్, ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ జోనల్ మేనేజర్ మారుతి, సీడప్ జేడీయం కిరణ్, పశుసంవర్ధక శాఖ ఏడి రామకృష్ణ, ఏడి హ్యాండ్లూమ్స్ పెద్దిరాజు, లీడ్ బ్యాంకు మేనేజర్, మత్స్యశాఖ రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ అధికారులు, జనసేన ఇన్ఛార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, ప్రసంగి ఆదినారాయణ, చిక్కాల దొరబాబు, పలువురు అధికారులు, కూటమి పార్టీ నాయకులు, పెద్ద ఎత్తున యువతీ యువకులు హాజరయ్యారు.

# చంబల్ లోయ దురాగతాలను తలపిస్తున్న కూటమి పాలన



**- మహిళలకు రక్షణ కల్పించడంలో చంద్రబాబు ప్రభుత్వం విఫలం**
**- ప్రైవేటు వ్యక్తి చేసిన ఆరోపణలను సాక్షి ఛానల్‌కు ఆపాదించడం విడ్డూరం**
**- వైసీపీ రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు జమ్మల మడక**

**కాకినాడ,మేజర్‌న్యూస్** : ఏడాదిలో సగటున రెండు రోజులకు ఒక అత్యాచారం చొప్పున 188 అత్యాచారాలు, 15 మానభంగాలు చేసిన అనంతరం  హత్యలు జరిగినా రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తి నట్టు చూస్తుందని ఏడాది పాలన చంబల్ లోయ దురాగతాలను తలపిస్తుందని వైసి రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి విమర్శించారు. మహిళలపై ఇన్ని అఘాయిత్యాలు జరుగుతున్నా చంద్రబాబు ప్రభుత్వం చోద్యం చూస్తుందని పోలీస్ యంత్రాంగం రెడ్ బుక్ సేవలోనే తరిస్తున్నదని ఆమె విమర్శించారు. ఈ సంఘటనల నుండి ప్రజలను తప్పుద్రోవ పట్టించేందుకే ఎవరో ప్రైవేటు వ్యక్తి అమరావతిని గూర్చి చేసిన వ్యాఖ్యలను సాక్షి ఛానల్‌కు ఆపాదించి జగన్మోహన్ రెడ్డిని భారతిని టార్గెట్ చేస్తూ రాష్ట్రంలోఅల్లకల్లోలం సృష్టించి ప్రజల దృష్టిని మరల్చుడానికి చంద్రబాబు ప్రభుత్వం రాజకీయం చేస్తుందని ఆమె విమర్శించారు.రామగిరిలో 9వ తరగతి బాలికపై 14 మంది ఆరు నెలల పాటు అత్యాచారం చేసినప్పుడు,సాక్షాత్తు శ్రీవారి దివ్య క్షేత్రం తిరుపతి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నియోజకవర్గం పిఠాపురం, ౦ంత్రిలోకేష్ నియోజకవర్గం మంగళగిరి,హెూంమంత్రి అనిత నియోజకవర్గం పాయకరావుపేట ఇలా రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడ చూసినా మహిళలు బాలికలపై దాడులు అత్యాచారాలు, హత్యలు నిత్యకృత్యం అయ్యాయని వీటిపై పెదవి విప్పని కూటమి నాయకులు, మహిళా నాయకురాళ్లు ప్రతిపక్షంలో ఉన్న జగన్మోహన్ రెడ్డి ఛానల్‌లో ఛానల్‌కు సంబంధం లేని ఒక ప్రైవేటు వ్యక్తి చేసిన వ్యాఖ్యలపై అనవసర రాద్ధాంతం చేస్తూ తమ ఉనికిని కాపాడుకొనే ప్రయత్నం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. జగన్మోహన్ రెడ్డిని ఆయన భార్య వై.ఎస్.భారతిని, యాంకర్ కొమ్మినేని ని లక్ష్యంగా చేసుకొని రాష్ట్రంలో గందరగోళాన్ని సృష్టిస్తున్నారని  ఆమె విమర్శించారు. టిడిపిలో గొప్ప నాయకులుగా చెప్పుకునే హిందూపురం ఎమ్మెల్యేనందమూరి బాలకృష్ణ ఆడది కనిపిస్తే ముద్దయినా పెట్టాలి కడుపు అన్నా చేయాలి అని, దివంగత కోడెల కారు షెడ్డులో ఉండాలి ఆడవాళ్లు ఇంట్లో ఉండాలి అని వ్యాఖ్యలు చేసి మహిళల పట్ల వారికున్న వైఖరిని, చిన్నచూపును తెలియజేశారని అన్నారు. తెలుగుదేశం ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఒక మహిళ ఎంఆర్ఓ ను జుట్టు పట్టుకుని ఈడ్చి దాడిచేసినా చంద్రబాబు పట్టించుకోకపోగా బాధితురాలిని తప్పు పట్టడం గతంలో చూసామని అన్నారు. సాక్షాత్తు సీఎం తనయుడు నారా లోకేష్ విదేశాల్లో మహిళలతో అసభ్యంగా వ్యవహరించిన వీడియోలు, ఫోటోలు గతంలోనే వెలుగులోకి వచ్చి సోషల్ మీడియాలో హాల్ చల్ చేశాయని ఆమె గుర్తుచేశారు.అదేవిధంగా జగన్ తన కుమార్తెను చూసేందుకు లండన్ వెళ్ళినప్పుడు నారా లోకేష్ ఆయనపై చేసిన అనుచిత వ్యాఖ్యలు లండన్ మహిళలను అగౌరవపరిచే విధంగా లేవా? అని ప్రశ్నించారు. రాష్ట్రం అంతటా మహిళలపై అత్యాచారాలు, హత్యలు, బాలికలపై రేపులు జరుగుతుండగా వాటిని పట్టించుకోని ప్రభుత్వం ఎవరో చేసిన వ్యాఖ్యలను వైసీపీ పార్టీకి ఆపాదించే ప్రయత్నం చేస్తూ ప్రజలను మభ్య పెడుతూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందని ఆమె విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో దిశ చట్టం ద్వారా బాలికల ఫోన్లో దిశ యాప్‌ను డౌన్లోడ్ చేసి బాధిత మహిళలు, బాలికలు ఆపదలో ఉంటే తక్షణం పోలీసులు స్పందించి వారిని రక్షించిన సంఘటనలు గత ప్రభుత్వంలో అనేకం చూసామని, అటువంటి రక్షణ చట్టాలు గాని మహిళలకు రక్షణ కల్పించే ఉద్దేశం కానీ కూటమి ప్రభుత్వ పాలనలో లోపించాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలను గౌరవించలేని, మహిళలకు బాలికలకు చిన్నారులకు రక్షణ కల్పించలేని ప్రభుత్వం రాష్ట్రాన్ని ఏ విధంగా రక్షించగలుగుతుందని ఆమె ప్రశ్నించారు.

## భగవాన్ 'బిర్సా ముండా'కు ఘన నివాళి



**రంపచోడవరం, మేజర్ న్యూస్** : భగవాన్ బిర్సా ముండా 125వ వర్ధంతి సందర్భంగా ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ళ బొజ్జి రెడ్డి ఘన నివాళి అర్పించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం రామాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన భగవాన్ బిర్సా ముండా 125 వ వర్ధంతి కార్యక్రమంలో పూలమాలలు వేసి బొజ్జిరెడ్డి  నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ మాట్లాడుతూ భగవాన్ బిర్సా ముండా మొట్టమొదటి స్వాతంత్ర్య సమరయోధుడు, జానపద నాయకుడు 19వ శతాబ్దపు చివరి రోజులలో నేటి బీహార్, జార్ఖండ్ అటవీక ప్రాంతాల్లో బ్రిటిష్ కాలంలో జరిగిన మిలినేరియన్ ఉద్యమానికి సారథ్యం వహించాడని పేర్కొన్నారు. 22 ఏళ్ల వయసులోనే బ్రిటిష్ వలసవాదంపై బ్రిటిష్రులపై యుద్ధం ప్రకటించారని, తద్వారా భారత స్వతంత్ర ఉద్యమ చరిత్రలో ప్రముఖ వ్యక్తిగా నిలిచారన్నారు. ఆయన గౌరవార్థం భారత పార్లమెంట్ లోని సెంట్రల్ హాల్లో ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ విధంగా సత్కరింపబడిన ఏకైక ఆదివాసి నాయకుడు భగవాన్ బిర్సా ముండా అన్నారు. నేటితరం యువతీ యువకులకు భగవాన్ బిర్సా ముండా స్ఫూర్తిదాయకమన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి కుండ్ల కృష్ణారెడ్డి, దేవీపట్నం బిజెపి మండల అధ్యక్షుడు కారం రామన్న దొర, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి కుండ్ల సాయిరాం రెడ్డి, దేవీపట్నం బిజెపి మాజీ మండల అధ్యక్షులు కుంజం ముత్యాలరావు దొర, మండల న్యాయ సేవాధికార సంస్థ పారాలీగల్ వాలంటీరు యలగాడ నాగేశ్వరరావు, శ్రీరామ్, ఆర్.ఎస్.ఎస్. త్రిఖండ ప్రచారక్ బచ్చల జంగమయ్య, ప్రాంత వ్యవస్థాపక్ కె.లక్ష్మీనారాయణ గురు ప్రసాద్, రాష్ట్ర ఆదివాసీ సంఘం ఉపాధ్యక్షుడు తెల్లంశేఖర్, ఎస్.ఎస్.ఎఫ్. జిల్లా సంయోజక్ గుడ్ల అంక శ్రీనివాసరెడ్డి, డివిజన్ కన్వీనర్ సి.హెచ్.విశ్వనాథరెడ్డి, మండల ప్రచారక్ కారం చెల్లన్న దొర, విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి అన్నవరెడ్డి కృష్ణకిశోర్, జిల్లా సత్సంగ ప్రముఖ నల్లమిల్లి వేంకటరామారెడ్డి, మండల క్యాషియర్ గుప్తా,స్థానికఆధ్యాత్మికసంస్థల కార్యవర్గ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఉక్కు పరిశ్రమలో తొలగించిన 5400 కార్మికులను తిరిగి చేర్చుకోవాలి




**- కేంద్ర కార్మిక సంఘాల ధర్నా**
**- అర్సలర్ మిట్టల్ ఇనుప గనుల కోసం బాబు సిఫారసు అన్యాయం**

**కాకినాడ,మేజర్‌న్యూస్** :విశాఖఉక్కు పరిశ్రమలో అన్యాయంగా తొలగించిన 5400 కాంట్రాక్ట్ కార్మికులను తక్షణం విధులలోకి తీసుకోవాలని కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కాకినాడ కలక్టరేట్ వద్ద నిరసన ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేషాబాబ్జి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, ఐ.ఎఫ్.టి.యురాష్ట్ర ఉపాధ్యక్షులు జె.వేంకటేశ్వర్లు, ఆంధ్రప్రదేశ్ రైతు కూలి సంఘం నాయకులు వల్లూరి రాజబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విశాఖ ఉక్కు పోరటంపై తీవ్ర ఆంక్షలు విధిస్తూ ఉక్కు పరిశ్రమలోపల రాష్ట్ర పోలీసులను మోహరించి పోరాడే కార్మికులపై నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నారని విమర్శించారు. బీజేపీ ప్రేవేటికరణ విధానాలకు డూడూ బసవన్నలా చంద్రబాబు తలుపుతూ ప్రజాస్వామిక పోరాటాన్ని అడ్డుకుంటు రాష్ట్ర ప్రజలు చేసిన ప్రాణత్యాగాలను అవమానించారన్నా రు. అసలు పరిశ్రమే పెట్టని అర్సలర్ మిట్టల్ స్టీల్ ఫ్యాక్టరీ కోసం కేంద్రానికి ఇనుప ఘనులు కేటాయించాలని సిఫారసు చేసిన బాబుకి విశాఖ ఉక్కు ఘనుల విషయం ఎందుకు ప్రస్తావించలేదని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వ వైఖరి ఇలాగే కొనసాగితే రాష్ట్ర ప్రజలు తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. తొలగించిన 5400 కార్మికులను తక్షణం తిరిగి విధులలో చేర్చుకోవాలని, విశాఖ ఉక్కు పరిశ్రమకు సొంత ఘనులు కేటాయించాలని, ప్రైవేటీకరణ విధానాలను విడనాడాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జాతీయ ఉపాధ్యక్షురాలు జి.బేబిరాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్‌కుమార్, జిల్లా కోశాధికారి మలకా రమణ, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమళ్ల పద్మ, వర్కింగ్ కమిటీ సభ్యులు మెడిశెట్టి వెంకటరమణ, టి.రాజా, పెంక్షనర్స్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సత్తిరాజు, ఏపీ మెడికల్ రిప్రజెంటివ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చివుకుల వెంకటరావు, రాష్ట్ర కోశాధికారి దుంపల ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి వర్మ, ఐఎఫ్టియు నాయకులు ఐఎఫ్టియు నాయకులు ఆర్.రఘువులు, జి దుర్గారావు, శ్రీపాదం సత్తిబాబు, ఆదినారాయణ, రాజు, రాము, ఐసీసీటీయూ రాష్ట్ర కన్వీనర్ గొడుగు సత్యన్నారాయణ, ఎస్.నాగరాజు, ఏఐటీయూసీ నాయకులు బంగారు రాజేష్, జనిపెల్లి అప్పన్న, కటారి నాగేశ్వరరావు, కే రవీంద్ర, నాగేశ్వరరావు, సింగంపల్లి దుర్గ, గాది వరలక్ష్మి, ఎం అప్పారావు, లండ కావయమ్మ,  అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య ఎఐఎఫ్‌టియు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కుంచె అంజిబాబు, డొక్కలూరు సంగీత రెడ్డి, దుర్గాదేవి, డి.నారాయణ మూర్తి, రాయుడు గోవిందు, బొచ్చ ఏసు తదితరులు పాల్గొన్నారు.

## స్టీల్ కార్మికుల్ని విధుల్లోకి తీసుకోవాలని ఆందోళన



**రంపచోడవరం,మేజర్‌న్యూస్** : విశాఖ స్టీల్ ఫ్యాక్టరీలో అకారణంగా తొలగించిన 5,400 మంది కాంట్రాక్టు కార్మికుల్ని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని, విశాఖ స్టీల్ ఫ్యాక్టరీకి సొంత గనులు కేటాయించాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రైవేటీకరణ విధానాలు విడనాడాలని కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా సిఐటియు, గిరిజన సంఘాలు ఆధ్వర్యంలో రంపచోడవరంలో సోమవారం రాస్తారోకోతో నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర నాయకులు లోకనాథం, గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి సురేందర్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విశాఖ స్టీల్ ప్లాంట్ పై నిర్బంధం ప్రయోగిస్తున్నాయని, కార్మికుల్ని భయభ్రాంతులకు గురిచేస్తూ ప్రైవేటీకరణ దిశగా అడుగులు వేస్తున్నాయని విమర్శించారు. 20 నుండి 30 ఏళ్లుగా కాంట్రాక్టు కార్మికులుగా పనిచేస్తూ స్టీల్ ఫ్యాక్టరీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న కార్మికుల్ని తొలగించడం దుర్మార్గమన్నారు. ఆర్థిక వ్యవస్థకి పట్టుకొమ్మలుగా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేసేందుకు కుట్రలు పన్నిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విశాఖ స్టీల్‌ని కారుచౌకగా అమ్మాలని చూస్తున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు ప్రైవేటీకరణ విధానాలు విడనాడాలని, అకారణంగా తొలగించిన కాంట్రాక్టు కార్మికుల్ని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని, విశాఖ స్టీల్ ఫ్యాక్టరీకి సొంత గనులు కేటాయించాలని, కార్మికులపై నిర్బంధాలు ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నిర్మల, రామలక్ష్మి, రాజేశ్వరి, గిరిజన సంఘం నాయకులు రామారావు, అశోక్, పులి సంతోష్, బాల్ దేవ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభ కనబరచిన విద్యార్థులకు అవార్డులు



**అమలాపురం,మేజర్‌న్యూస్ :** విద్యా వ్యవస్థలో నాణ్యత, ప్రమాణాలు పెంచేందుకు పదవ తరగతి ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలలో అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు అవార్డులను ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ వెల్లడించారు. సోమవారం స్థానిక సత్యనారాయణ గార్డెన్స్ నందు జిల్లాస్థాయి షైనింగ్ స్టార్-2025 అవార్డులను 168 మంది విద్యార్థిని విద్యార్థులకు అందించి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన 10, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహించే ఉద్దేశంతో సైనింగ్ స్టార్స్ అవార్డ్- 2025 పేరిట సత్కరించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ షైనింగ్ స్టార్స్ అవార్డుల ప్రదానం జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో విద్యనభ్యసించి పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 139 మంది ఇంటర్మీడియట్లో 29 మంది వెరసి 168 విద్యార్థినీ విద్యార్థులకు ఎంపిక చేసి ఒక్కొక్కరికి రూ.20 వేలు నగదు బహుమతి, ప్రశంసా మెడల్ ను బహుకరించి ఘనంగా సన్మానించారు. బీసీ,ఎస్సీ,ఎస్టీ,ఓసీ, ప్రత్యేక అవసరాలు గల పిల్లల కేటగిరీలో వీరిని ఎంపిక చేశారన్నారు.పది, ఇంటర్మీడియట్ విద్యలో నాణ్యత, నైపుణ్యాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో అవార్డుల బహుకరిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల సామర్థ్యాన్ని బట్టి ఏ,బి,సి కేటగిరీలుగా విభజించి 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా జిల్లాను రాష్ట్రంలో రెండో స్థానంలో నిలిపామన్నారు. వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక స్టడీ మెటీరియల్‌ను రూపొందించి పటిష్టంగా అమలు చేయడం ద్వారా సత్ఫలితాలు వచ్చేయన్నారు. పేరెంట్-టీచర్స్ సమావేశాలు నిర్వహించి విద్యార్థుల ప్రోగ్రెస్‌లో పురోగతి సాధించాలన్నారు. వెనుకబడిన విద్యార్థుల కోసం కేర్ టేకర్ వ్యవస్థ ద్వారా ప్రతి జూనియర్ ఒక్కొక్క ఉపాధ్యాయుడికి కనీసం 10మంది విద్యార్థులను దత్తత తీసుకుని ఫలితాలను మెరుగుపర్చే బాధ్యత అప్పగించాలన్నారు. ఈ విద్యా సంవత్సరం నుంచి కరిక్యులమ్లో మార్పులు చేస్తూ జిల్లాను మొదటి స్థానంలో నిలపాలన్నారు. అంతర్జాతీయంగా వస్తున్న సాంకేతికతలకు అనుగుణంగా కొత్త పాఠ్యాంశాలను పరీక్షా విధానాన్ని అమలు చేయాలన్నారు. 8, 9,10 + విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ అత్యంత ముఖ్యమని, ముందుగా నిర్దేశించుకున్న గోల్స్ సాధించేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ద్వారా మార్గాలను అన్వేషించుకొని కెరీర్ కౌన్సిలింగ్, ద్వారా కెరీర్ ప్లానింగ్ చేసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను ఆయన ముచ్చటించి భవిష్యత్తులో కెరీర్ ప్లానింగ్ అంశాలను ఆరా తీశారు.పి.గన్నవరం శాసనసభ్యులు జి.సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థుల యొక్క ప్రతిభను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ఈ అవార్డు ప్రధాన ఉత్సవాలను నిర్వహిస్తుందన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే ప్రతిభను కనబరిచి ఉన్నత శిఖరాలు అధిరోహించి జిల్లాకు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకుని రావాలన్నారు.విద్యాశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు నాగమణి మాట్లాడుతూ గత ఏడాది రాష్ట్రంలో 14వ స్థానంలో ఉన్న జిల్లాను ఈ ఏడాది జిల్లా కలెక్టర్ దార్శనికత ప్రత్యేక చొరవ, మార్గ నిర్దేశనంతో విద్యా శాఖ జిల్లాను రెండో స్థానంలోకి తీసుకువచ్చామన్నారు. భవిష్యత్తులో మొదటి స్థానానికి తీసుకుని వచ్చేలా ప్రత్యేక చొరవ చూపడానికి కృషి చేస్తామన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ సలీం భాష విద్యాశాఖ పదవ తరగతిలో జిల్లాను రాష్ట్రంలో రెండో స్థానానికి తీసుకుని రావడానికి చేపట్టిన అం శాలు గూర్చి తెలియజేశారు. కార్యక్రమంలో ఆహార కమిషన్ సభ్యులు జక్కంపూడి కిరణ్, ఇంటర్మీడియట్ బోర్డ్ జిల్లా అధికారి వి సోమశేఖర రావు, సర్వశిక్ష ఏపీసి జి.మమ్మీ, హనుమంతరావు, సుబ్రహ్మణ్యం జిల్లా సైన్స్ అధికారి జి.వి.ఎస్. సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటక కేంద్రంగా పీచ్చుకులంక



ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : పర్యాటక కేంద్రంగా పిచ్చికులంక ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు వడివడిగా అడుగులు పడుతున్నాయి. సర్ ఆర్డర్ కాటన్ బ్యారేజీకి ఆనుకుని ద్వీపంలో ఉన్న పిచ్చుకలంకను అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం పర్యాటక శాఖ ద్వారా ఓబరాయ సంస్థకు అప్పగించింది. అందులో భాగంగా సోమవారం ఆర్డిఓ శ్రీకర్ పీచుకులంక ప్రాంతాన్ని రెవెన్యూ అధికారులతో కలిసి పరిశీలించారు. ఫీల్డ్ సర్వే ప్రకారం పిచ్చుకలంకలో అభివృద్ధి చేపట్టేందుకు ఉన్న అవకాశాలను స్థానిక రెవెన్యూ సిబ్బంది ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఆర్డీవో వెంట ఆత్రేయపురం తాసిల్దార్ టీ రాజేశ్వరరావు, ఆర్ఐ బాను, సర్వేయర్ రెవిన్యూ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల వేతలు తీరేదెన్నడు ..?

**- మత్స్యకారుపేటల్లో మౌలిక సదుపాయాలు కల్పించడంలో టిడిపి ఎమ్మెల్యే మరియు కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ విఫలం**

**- ఇంటింటికి కుళాయి వేయిస్తామని పవన్ కళ్యాణ్ ఇచ్చిన హామీ ఏమైంది?**

**-పెరిగిన అధిక ధరలు, పన్నుల భారాలకు వ్యతిరేకంగా మరియు ప్రజల మౌలిక సదుపాయాల కోసం కాకినాడ కలెక్టరేట్ వద్ద జూన్ 30వ తేదీన ధర్నా**



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** మత్స్యకారపేటల్లో మౌలిక సదుపాయాలు కల్పించడంలో టిడిపి ఎమ్మెల్యే మరియు కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ విఫలమైందని భారత విప్లవ కమ్యూనిస్టు పార్టీ -ఆర్‌సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రంబాల సతీష్ తెలియజేశారు. కాకినాడ పార్టీ కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి పూర్తిగా నెరవేర్చలేకపోయిందని ఈ సందర్భంగా గుర్తు చేస్తూ, ఎన్నికలకు ముందు పవన్ కళ్యాణ్ ఇంటింటికి కులాయి వేయిస్తామని చెప్పి ఇచ్చిన హామీ ఏమైందని ఆయన ప్రశ్నించారు. ముఖ్యంగా మత్స్యకారుపేటలో నేటికీ ఇంటింటికి కులాయి లేకపోవడం వాటర్ ట్యాంకర్లపై ఆధారపడడం చాలా దారుణమని తెలియజేశారు, పలు దఫాలుగా కాకినాడ టిడిపి ఎమ్మెల్యేగా గెలిచినటువంటి వనమాడి కొండబాబు ఉన్నా కూడా నేటికీ మత్స్యకార ప్రజల జీవితాలు ఏమాత్రం మారలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా పాలకవర్గాలు ప్రజల కోసం చిత్తశుద్ధితో పనిచేయాలని అధికారుల పనితీరుపై ప్రజా ప్రతినిధులు నిరంతర పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. ఆర్‌సిపిఐ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి శివకోటి రాజు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికై, పెరిగిన ధరలు అధిక పనుల భారాలకు వ్యతిరేకంగా మరియు ప్రజల మౌలిక సదుపాయాలు కల్పన కోసం జూన్ 30వ తేదీన కాకినాడ కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తామని అనంతరం కలెక్టర్‌కి వినతి పత్రం అందజేసి సమస్యల పరిష్కారానికై కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీను, ప్రేమ్ కుమార్, వి మంగ, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యకర సమాజం కోసం పాటుపడాలి



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** యోగాతో ప్రతి ఒక్కరు ఆరోగ్యకర సమాజం కోసం పాటుపడాలని ఎంపిపి కుండా అన్నపూర్ణ, ఎం.పి.డి.ఒ.బి.కె.ఎన్.ఎన్.వెంకటరామన్,తహానిల్దార్ టి.ఆర్.రాజేశ్వర రావులు అన్నారు.

సోమవారం మండల పరిషత్ కార్యాలయం వద్ద మండల స్థాయిలో యోగంధ్ర ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యకరమైన ఆనందకరమైన సమాజం కోసం ప్రతి ఒక్కరూ యోగా చేయాలని, అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నెలరోజుల పాటు ప్రజలను భాగస్వామ్యం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర కార్యక్రమమాన్ని నిర్వహిస్తుందని, మన శరీరం, మనసును ఆధీనంలో ఉంచుకొనేందుకు యోగా ఎంతో ఉపయోగపడుతుందన్నారు. 16 న వాడపల్లిలో జరిగే యోగా కార్యక్రమాన్ని అందరు కలిసి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వరప్రసాదరావు, సచివాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.ాల్గొన్నారు.

## యోగాసనాలతో సంపూర్ణ ఆరోగ్యం




**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ప్రతి నిత్యం యోగాను ఆచరించడం వలన సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని యోగా గురువులు వేదుల ఫణీంద్ర పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ 11వ యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా జరిగిన అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. దీర్ఘకాలిక వ్యాధుల నుంచి, మానసిక రుగ్మతల నుంచి ఉపశమనం కోసం ప్రతి ఒక్కరూ తమ జీవన విధానంలో యోగా భాగం కావాలని అన్నారు. యోగా వలన శరీరం లోని ప్రతి అవయవం చైతన్యవంతం అవుతుందని అన్నారు. ఎలాంటి ఖర్చు లేకుండా సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించే సులువైన మార్గం యోగా అని ఫణీంద్ర తెలిపారు. అనంతరం అడబాల రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో ఫణీంద్ర ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అడ్డాల సత్యనారాయణ, బుద్ధరాజు సత్యనారాయణ రాజు, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, ప్రసాద్ నాయుడు తదితరులు

## కేంద్ర మంత్రికి లేఖాస్త్రాలు




**కాకినాడ,మేజర్‌న్యూస్ :** భారతీయ తపాలా విశ్రాంత ఉద్యోగులు కేంద్ర మంత్రికి లేఖాస్త్రాలు సంధించారు. ఆల్ ఇండియా పోస్టల్ & ఆర్ఎమ్ఎస్ పెన్షనర్స్ అసోసియేషన్ కేంద్ర కమిటీ పిలుపు మేరకు 3వ విడతలో భాగముగా 113 పెన్షనర్లు కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్యకి డిమాండ్స్ సాధన కోసం 5రూపాయల కవర్‌లో ఎవరికీ వారు డైరెక్ట్ పోస్ట్ చేశారు.అల్ఇండియా పోస్టల్ & ఆర్.ఏం.ఏస్. పెన్సనర్స్ అసోసియేషన్ కాకినాడ డివిజన్ తరపున ప్రెసిడెంట్ జి.వి లక్ష్మీ నారాయణ, కార్యదర్శి తురగా సూర్యారావు, ఫైనాన్స్ కార్యదర్శి సిహెచ్ రామారావు కాకినాడ ప్రధాన తపాలా కార్యాలయం వద్ద ఉన్న పోస్టల్ డబ్బాలో వేసినారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ తరపున ప్రెసిడెంట్ జి.వి.లక్ష్మీనారాయణ, కార్యదర్శి తురగా సూర్యారావు, ఫైనాన్స్ కార్యదర్శి సిహెచ్ రామారావు నాయకత్వం వహించారు.

# 2047 నాటికి 15 శాతం వృద్ధిరేటు లక్ష్యం



**కాకినాడ, మేజర్ న్యూస్** : స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ ద్వారా 2047 నాటికి 15 శాతం వృద్ధిరేటుతో రాష్ట్రాన్ని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యంలో భాగంగా సోమవారం మద్యాహ్నం 26 జిల్లాల విజన్ యాక్షన్ ప్లాన్ (డివిఏపి) యూనిట్లను, 175 నియోజక వర్గ విజన్ యాక్షన్ (సివిఏపి) యూనిట్లను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం రాజధాని అమరావతి నుండి వర్చువల్ విధానంలో ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ, జిల్లా కలెక్టరు షణ్మోహన్ సగిలి, జిల్లా ఎమ్మెల్యేలు, ప్రజాపత్రినిధులు, అధికారులతో కలిసి కలెక్టరేట్ కోర్టు హాలు నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ 100 సంవత్సరాల స్వాతంత్ర వేడుకలు జరుపుకునే 2047 నాటికి భారతదేశాన్ని 3వ పెద్ద గ్లోబల్ ఆర్థిక వ్యవస్థగా మలచేందుకు కేంద్ర ప్రభుత్వం వికసిత్ భారత్ విజన్ లక్ష్యాన్ని చేపట్టగా, రాష్ట్రాన్ని 42 వేల డాలర్ల తలసరి ఆదాయంతో 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దేందుకు స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ చేపట్టామని తెలిపారు. ఆయా జిల్లాలు, నియోజక వర్గాలలోని స్థానిక వనరులు, ప్రధానరంగాలసమర్థ వంతంగా వినియోగించేందు కుంటూ ఈ లక్ష్యాలను ప్రణాళికాబద్ధంగా శరవేగంగా సాధించేందుకు జిల్లా, నియోజక వర్గ విజన్ ప్లాన్ యూనిట్లను ఏర్పాటు చేసామన్నారు. ఈ విజన్ ప్లాన్ యూనిట్ల లక్ష్యాలను సాకారం చేయడంలో జిల్లా కలెక్టర్లు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు అంకిత భావంతో పనిచేయాలని, ప్రతి మూడు నెలల కొకసారి ఈ యూనిట్ల పనితీరును విశ్లేషించడం జరుగుతుందన్నారు.

పి4 కార్యక్రమం ద్వారా ఆర్థిక అసమానతలను తొలగించడం, నైపుణ్యాల అభివృద్ధి, మానవ వనరుల శిక్షణ, ఉద్యోగాల కల్పన, అగ్రి టెక్, గ్లోబల్ బ్రాండింగ్, గ్రీన్ ఎకానమీ, ఎనర్జీ ఎఫిషెన్సీ, వాటర్ సిక్యూరిటీ, అంతర్జాతీయ లాజిస్టిక్స్ కల్పన వంటి అంశాలలో విజన్ ప్లాన్ యూనిట్లు పనిచేస్తాయన్నారు. రాష్ట్రాన్ని ఆరోగ్యం, సంపద, సంతోషాలు వెల్లివిరిసే సమాజంగా తీర్చిదిద్దేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని ముఖ్యమంత్రి ప్రజాప్రతినిధులు, అధికారులను కోరారు. జిల్లా విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్‌లకు చైర్ పర్సన్‌గా జిల్లా ఇన్‌చార్జి మంత్రి, వైస్ చైర్ పర్సన్‌గా స్థానిక ఎంపి, ఎగ్జిక్యూటీవ్ వైస్ చైర్ పర్సన్‌గా జిల్లా కలెక్టర్, సభ్యులుగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జడ్పి చైర్పన్, మున్సిపల్ కార్పొరేషన్ల మేయర్లు, కన్వీనరుగా ముఖ్యప్రణాళికాధికారి వ్యవహరిస్తారు. నియోజక వర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్లకు సంబంధిత నియోజక వర్గ ఎమ్మెల్యే చైర్ పర్సన్ గాను, ఎగ్జిక్యూటీవ్ వైస్ చైర్ పర్సన్ గా నియోజక వర్గ స్పెషల్ ఆఫీసర్, కన్వీనరుగా నియోజవర్గ కేంద్ర ఎంపిడిఓ, సభ్యులుగా టెరిటోరియల్ నియోజక వర్గ ఎంఎల్సీ, మున్సిపాలిటీలు, నగరపంచాయితీల చైర్ పర్సన్లు, సంబంధిత ఆర్డిఓ, మున్సిపల్ కమీషనర్లు, తహాశిల్దారులు, ఎంపిడిఓలు సభ్యులుగా ఉంటారు. నియోజకవర్గ విజన్ ప్లాన్ యూనిట్ల కార్యాలయాల ఏర్పాటుకు ఒక్కక్క యూనిట్‌కు 10 లక్షలు నిధులు ప్రభుత్వం కల్పిస్తోంది. కార్యక్రమంలో ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు), పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్విఎస్ఎన్ వర్మ, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, డిఆర్ఓ జె.వెంకట్రావు, సిపిఓ పి.త్రినాద్, జడ్పి సిఈఓ వివివిఎస్ లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను అవమానపరిచిన
# భారతీ రెడ్డి క్షమాపణలు చెప్పాలి

**– సుంకర పావని తిరుమల కుమార్ డిమాండ్**




**కాకినాడ, మేజర్‌న్యూస్** : రాజధాని అమరావతిపై ఆ ప్రాంత మహిళలపై జుగుప్సాకరమైన వ్యాఖ్యలు చేసి మహిళలను అవమానపరిచేలా ప్రసారం చేసిన ఒక మీడియా అధినేత్రి భారతి రెడ్డి మహిళలోకానికి క్షమాపణ చెప్పాలని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సుంకర పావని తిరుమల కుమార్ డిమాండ్ చేశారు. ఒక మీడియాలో కొమ్మినేని శ్రీనివాసరావు నిర్వహించిన లైవ్ డిబేట్లో జర్నలిస్టు, విశ్లేషకుడు కృష్ణంరాజు రాజధాని అమరావతి ప్రాంత ప్రజలను వేశ్యలుగా సెక్స్ వర్కర్లుగా పేర్కొంటూ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఆమె తీవ్రంగా ఖండించారు. అమరావతిని అక్కడి మహిళలని కించపరుస్తూ జుగుప్సాకరంగా మాట్లాడిన వారు సభ్య సమాజంలో జీవించడానికి అర్హులు కాదని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళల్ని అవమానించడం జగన్ సహా వైకాపా నేతల పైశాచిక ఆనందానికి పరాకాష్ట అని అని పేర్కొన్నారు. జగన్ ఆయన సతీమణి భారతి రెడ్డి నివాసముంటున్న తాడేపల్లి ప్యాలెస్ రాజధాని పరిధిలో లేదా మరి అటువంటప్పుడు వారిని ఏమి అనాలి? అని నిలదీశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేపట్టిన అమరావతి రాజధాని పునర్ నిర్మాణ శంకుస్థాపన జరిగి దేశ ప్రధాని మోడీ సైతం రాజధానిని కొనియాడిన కొన్ని రోజులకే దేవతల రాజధాని అమరావతిని వేశ్యల రాజధాని అనడం దానిని సమర్థించడం ఎంతవరకు సబబు అని అన్నారు. వైసిపి కి ప్రజలు బుద్ధి చెప్పినా జగన్ ఇంకా తమ వైఖరి మార్చుకోకుండా మహిళల గురించి ఇలాంటి వ్యాఖ్యలు చేసిన వారిని ప్రోత్సహించడం దారుణం అన్నారు. మహిళల గౌరవ భంగం కలిగితే సొంత పార్టీ వారిని సైతం టిడిపి అధిష్టానం క్షమించదని, భారతిపై వ్యాఖ్యలు చేసిన చేబ్రోలు కిరణ్‌పై టీడీపీ అధిష్టానం ఆగ్రహం వ్యక్తం చేసి ఆయనను పార్టీ నుండి సస్పెండ్ చేసి అతనిపై కేసు పెట్టి అరెస్టు చేసి తన చిత్తశుద్ధిని తెలియజేసిందని ఆమె గుర్తు చేశారు. ప్రజల చీత్కారానికి గురై ప్రతిపక్ష హెూదా కూడా కోల్పోయిన జగన్ అక్కసుతో ద్వేషంతో తన బ్లూ మీడియాతో విషం కక్కించే ప్రయత్నం చేస్తున్నాడని ఇటువంటి చర్యలు కొనసాగిస్తే ప్రజలు ఇప్పటికే 11 సీట్లు ఇచ్చి అసెంబ్లీలో కూడా ముఖం చూపించలేని పరిస్థితిలోనికి పంపారని ఇక రాష్ట్రం నుండి కూడా సాగనంపుతారని హెచ్చరించారు. తక్షణం ఆ ఛానల్ జర్నలిస్టు కృష్ణంరాజు, కొమ్మినేని శ్రీనివాసరావు లను తక్షణం అరెస్టు చేయ్యాలని సుంకర పావని డిమాండ్ చేశారు.

## జీతాల మంజూరు బిల్లులో అలసత్వం వహించిన అధికారులపై చర్యలు తీసుకోవాలి

**– కాకినాడ స్పెషల్ సానిటేషన్ కార్మికుల బకాయి జీతాలు తక్షణమే చెల్లించాలి**




**కాకినాడ, మేజర్ న్యూస్** : ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎఐటియుసి అనుబంధ సంఘ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం కాకినాడ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని నిరసన ధర్నా నిర్వహించారు.

ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ హాజరయ్యారు. ప్రసాద్ ఈ ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ లో (ఆప్కాస్) పారిశుధ్య కార్మికులుగా పనిచేస్తున్న కార్మికులకు మే నెల లో జీతాలు సగం సగం మాత్రమే పడ్డా యని, పారిశుధ్య కార్మికులను చులకనగా చూస్తూవారికి మస్తర్లు వేయడంలో సచివాలయ హెల్త్ సెక్రటరీ లు, ఇన్స్పెక్టర్ అలసత్వం వహించడం వల్ల, కేవలం వారి నిర్లక్ష్యం వల్ల వారికి జీతాలు తక్కువ పడ్డాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేషన్ అధికారులు మరలా బిల్లు పెట్టినఅది వస్తాయో రాయో సమాచారం కూడా తెలియదని మున్సిపల్ కార్యాల చుట్టూ ప్రదర్శన చేయవలసి వస్తుందని వస్తుందని, బిల్లులో అలసత్వం వహిస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ,ముఖ్యంగా 12, 14 సర్కిల్లో పనిచేస్తున్న సచివాలయ హెల్త్ సెక్రటరీలు , ఇన్స్పెక్టర్ పై చర్యలు తీసుకుని వారి జీతాల నుండి రికవరీ చేసి కార్మికులకు జీతాలు మంజూరు చేయాలని ఆయన అన్నారు. కాకినాడ స్పెషల్ గా సానిటేషన్ గా పనిచేస్తున్న కార్మికులకు 4 నెలలుగా జీతాలు మంజూరు కాలేదని, జీతాలు సకాలంలో మంజూరు లేక కార్మికులు అప్పులఇబ్బందులకు గురవుతున్నారని, కాకినాడ నగరపాలక సంస్థ మున్సిపల్ కమిషనర్ గారి జోక్యం చేసుకొని తక్షణమే స్పందించి వారికి జీతాలు మంజూరు చేయాలని ఆయన అన్నారు. పర్మనెంట్ ఎంప్లాయిస్ కి యూనిఫామ్, రైన్ కోట్స్, సబ్బులు, నూనెలు మంజూరు చేయాలని, సర్వీస్ పే స్కేల్ అమలు చేయాలని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో బంగారు రాజేష్, జనపల్లి అప్పన్న, కటారి నాగేశ్వరరావు, కే.రవీంద్ర, నాగేశ్వరరావు, సింగంపల్లి దుర్గ, గాది వరలక్ష్మి, ఎం.అప్పారావు, లండ కావయమ్మ, దుర్గాప్రసాద్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

## అర్జీలపై నిర్దేశిత గడువులోగా పూర్తి నాణ్యతతో పరిష్కార మార్గాలు చూపాలి



**అమలాపురం, మేజర్ న్యూస్** : అర్జీదారుల నుండి అందిన అర్జీలపై సత్వరమే స్పందించి నిర్దేశిత గడువులోగా పూర్తి నాణ్యతతో పరిష్కార మార్గాలు చూపాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు సోమవారం స్థానిక కలెక్టరేట్ నందు నిర్వహించిన జిల్లాస్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డిఆర్ఓ రాజకుమారి, కలెక్టరేట్ పరి పాలనాధికారి కే.కాశీ విశ్వేశ్వరరావు, డిఆర్డిఏ, డ్వామా పథక సంచాలకులు జయచంద్ర గాంధీ, మధుసూదన్ లు అర్జీదారుల నుండి సుమారుగా 215 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు పాలనను మరింత చేరువ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను ప్రవేశపెట్టిందని, ఆ దిశగా అంకితభావం, జవాబుదారితనంతో సేవలందించాలని ఆదేశించారు. అర్జీదారుల సంతృప్తే కొలమానంగా అధికారులు అత్యంత నాణ్యత ప్రమాణాలతో అర్జీలను పరిష్కరించి అవే అర్జీలు అదే అంశంపై పునరావృతం కాకుండా అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. అర్జీదారులు మండల స్థాయి సమస్యలను మండల స్థాయిలోనే అందించి పరిష్కార మార్గాలు పొందాలన్నారు. జిల్లాస్థాయి ఫిర్యాదులను జిల్లాస్థాయిలో సమర్పించాలన్నారు. పాలనను చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, డివిజనల్, మున్సిపల్ స్థాయిలలో కూడా పిజిఆర్ఎస్ సేవలను ప్రభుత్వం విస్తరించిందని తెలిపారు. ఆయా స్థాయి ఫిర్యాదులను ఆయా స్థాయిలలోనే సమర్పించి తగు పరిష్కార మార్గాలు కోరాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బోసు బాబు, జిల్లా వైద్య సేవలు సమన్వయ అధికారి డాక్టర్ కార్తీక్, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారత అధికారిని ఈ.జ్యోతిలక్ష్మి దేవి, వికాస జిల్లా మేనేజర్ జి.రమేష్, జిల్లాస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎపి ఇఎపిసిఈటీ-2025 ఫలితాలలో సత్తా చాటిన ఆదిత్య విద్యార్థులు

– 13,31,72,91, 95,96 వంటి స్టేట్ ర్యాంకులతో జయకేతనం..





**కాకినాడ, మేజర్‌న్యూస్ :** నేడు ప్రకటించిన ఎపి ఇఎపిసిఈటీ-2025 ఫలితాలలో ఆదిత్య విద్యార్థులు అత్యున్నత స్టేట్ ర్యాంకులు సాధించి ఆంధ్రప్రదేశ్ విద్యా రంగంలోఆదిత్యశిక్షణాపటిమను,ఆధిక్యతను మరొక్క మారు నిర్ద్వంద్వంగా ఋజువుచేసారు. కాకినాడ జిల్లా ఎపి ఇఎపిసిఈటీ-2025 (ఇంజనీరింగ్) మొదటి 10 ర్యాంకులను 'ఆదిత్య' విద్యార్థులే కైవసం చేసుకోని సరిక్రొత్త రికార్డును సృష్టించారు.ఎపి ఇఎపిసిఈటీ (ఇంజనీరింగ్) స్టేట్ ఫలితాలలో పి.ఆదిత్యఅభిషేక్ 13వ ర్యాంకు, జి.లోషిణి 72వ ర్యాంకు, వై.శుభ శ్రీవల్లి ఆత్రేయి 91వ ర్యాంకు, జి.శ్రీరామ శశాంక్ 95వ ర్యాంకు, వై.వేదిక 96వ ర్యాంకును సాధించారు. ఇంకా 121, 136, 156, 169, 170, 172, 177, 198 తదితర మరెన్నో అత్యుత్తమ, అత్యధిక ర్యాంకులను విద్యార్థులు సాధించారు. ఎపి ఇఎపిసిఈటీ (అగ్రికల్చర్) స్టేట్ ఫలితాలలో వి.సాయి భవ్య హర్షిణి 31వ ర్యాంకును సాధించారు. ఇంకా 112, 119, 152 తదితర మరెన్నో అత్యుత్తమ, అత్యధిక ర్యాంకులను విద్యార్థులు సాధించారు. అత్యున్నత స్టేట్ ర్యాంకులు సాధించి, ఆదిత్య ఆంధ్రప్రదేశ్ విద్యారంగంలో అగ్రగామినని ఋజువు చేసుకొందని ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ ఎన్.శేషారెడ్డి అన్నారు.విద్యార్థుల స్థాయిని బట్టి ప్రణాళికలు రూపొందించటం వల్లనే ఇలాంటి అద్భుత విజయాలను ఆదిత్య విద్యార్థులు సాధిస్తున్నారని ఆదిత్య విద్యాసంస్థల సెక్రటరీ ఎన్.కె. దీపక్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా విజేతలను ప్రత్యేకంగా అభినందించారు. ఎపి ఇఎపిసిఈటీ-2025లో100ర్యాంకులలోపు 6 మంది, 500 ర్యాంకులలోపు 38 మంది, 1000 ర్యాంకులలోపు 62 మంది విద్యార్థులు అత్యుత్తమ స్టేట్ ర్యాంకులను సాధించారు.

ఈ సందర్భంగా ఆదిత్య విద్యాసంస్థల హాస్టల్ డైరక్టర్ ఎన్.లక్ష్మీరాజ్యం, ఆదిత్య విద్యాసంస్థల డైరక్టర్ ఎన్.శృతి, డైరక్టర్ ఎన్.సుగుణ, ఐఐటి ప్రిన్సిపాల్ జె.మెయిన, కో-ఆర్డినేటర్ కె.లక్ష్మీకుమార్, అకడమిక్ డైరక్టర్ ఎస్.వి.రాఘవరెడ్డి, ఎస్.పి.గంగిరెడ్డి, పి.సత్యనారాయణ రెడ్డి, ఐఐటి క్యాంపస్ వైస్ ప్రిన్సిపాల్ ఎమ్. ఫణీంద్ర మరియు ఆదిత్య నిర్వహణలో గల ఇతర కేంద్రాలలో గల కళాశాలల ప్రిన్సిపాల్స్ అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను, ఉత్తమ శిక్షణనందించిన అధ్యాపక వర్గాన్ని అభినందించారు.

# టీబీ నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి



**పెరవలి, మేజర్ న్యూస్ :** కానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో జూన్ 9వ తేదీ సోమవారం ఇంటెన్సీఫైడ్ టీబీ కాంపెయినింగ్ కార్యక్రమంలో భాగంగా 70 మందికి క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ కె.హేమరాజు మాట్లాడుతూ క్షయ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రెండు వారాలకు మించిన దగ్గు, బరువు తగ్గడం, రాత్రిపూట జ్వరం వంటి లక్షణాలు ఉంటే వెంటనే గ్రామంలో వైద్య సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. టీబీ సూపర్వైజర్ ఆశాజ్యోతి మాట్లాడుతూ టీబీ వ్యాధి నివారణ మందులు వాడుతున్న వారికి సరైన ఆహారం అందించడానికి దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భావన మధు పూర్ణచంద్,ఎంపీహెచ్ఎస్ కె.నాగేశ్వరరావు, ఎం ఎల్ హెచ్ పి ఉద్యరాణి, ఆశ కార్యకర్తలు, 104 సిబ్బంది అరుణ పాల్గొన్నారు.

# నన్నయ వసతి గృహాలకు కొత్త కళ




## -పనులను పరిశీలించిన వీసీ ప్రసన్నశ్రీ

**రాజానగరం, మేజర్ న్యూస్ :** ఆదికవి నన్నయ యూనివర్సిటీ మెన్ అండ్ ఉమెన్ హాస్టల్స్ కు కొత్త కళ సంతరించుకుంటుంది. వసతీ గృహాలకు అవసరమైన అన్ని సౌకర్యాలు సమకూర్చి భవనాలకు రంగులు వేయించి కొత్త రూపాన్ని దిద్దుతున్నారు. సోమవారం ఉమెన్స్ హాస్టల్ పనులను వీసీ ఆచార్య ఎస్. ప్రసన్నశ్రీ పరిశీలించారు. యూనివర్సిటీ ఇంజనీర్లు మరియు హాస్టల్ సిబ్బందికి రిపేరింగ్ వర్క్సుకు సంబంధించిన పలు సూచనలు అందించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ వేసవి సెలవులు వచ్చిన వెంటనే హాస్టల్స్ పై దృష్టి సారించామని మెన్ అండ్ ఉమెన్ హాస్టల్స్ లో రిపేరింగ్ వర్క్స్ చేయించామని చెప్పారు. హాస్టల్ లోని కారిడార్లు, కిచెన్, లివింగ్ రూమ్స్, వాష్ రూమ్స్ లలో ఫ్లోరింగ్ రిపేర్లు, ప్లబ్లింగ్, ఎలక్ట్రికల్, శానిటరీ వర్క్స్ చేయించామన్నారు. హాస్టల్ పరిసరాలలోని తుప్పలు, వ్యర్థాలను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచామన్నారు. ప్రస్తుతం బిల్డింగ్ పెయింటింగ్ వర్క్స్ జరుగుతున్నాయనని తెలిపారు. తాగునీటి సమస్యలు తొలగించేందుకు ఉమెన్స్ హాస్టల్ లో అదనంగా ఒక ఆర్.వో. ప్లాంట్ ను ఏర్పాటు చేసామని చెప్పారు.

త్వరలో విద్యాసంవత్సరం ప్రారంభం కాబోతున్న నేపథ్యంలో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటు న్నామన్నారు.తల్లిదండ్రులను విడిచి హాస్టల్స్‌కు వచ్చిన విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తామని, తద్వారవిద్యార్థులుచదువుపై దృష్టి సారిస్తారని తెలియజేశారు. హాస్టల్స్‌లో జరుగుతున్న పనులను ఎప్పటికప్పుడు యూనివర్సిటీ ఇంజనీరింగ్ సిబ్బంది పర్యవేక్షిస్తూ ఉండాలని ఆదేశించారు.

# నేడు శ్రీ మరిడమ్మ అమ్మవారి ఉయ్యాళ్ళ తాళ్లోత్సవం




**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** ఉభయ తెలుగు రాష్ట్రాలలో ప్రసిద్ధి చెందిన పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి ఆషాఢ మాస జాతర మహోత్సవాల సందర్భంగా మంగళవారం సాయంత్రం నుండి పాత పెద్దాపురం కోటముందు వారిచేఅత్యంత వైభవంగా ఉయ్యాళ్ళ తాళ్లోత్సవం నిర్వహించబడునని దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ మరియు కార్యనిర్వాహణాధికారిణి కె.విజయలక్ష్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె తెలుపుతూ ఈ కార్యక్రమంలలో గ్రామస్థులు, భక్తులు, పెద్ద సంఖ్యలో పాల్గొనవలసినదిగా ఆమె కోరారు.

# మండలంలో 7గురు విద్యార్థులకు షైనింగ్ అవార్డ్స



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు విద్యాశాఖాధికారుల ఆదేశాల మేరకు పెద్దాపురం మండలంలో 7గురు విద్యార్థులకు పదవతరగతి ఫలితాలలో ఉత్తమ ప్రతిభ చూపినందుకు గాను షైనింగ్ అవార్డ్స అందజేసి నట్లు డివైఇఓ ఈరంకి ప్రభాకరశర్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ పట్టణంలో ఆదిత్య ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నుండి ఇద్దరకు, శ్రీ ఆర్కా ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నుండి ఒకరు, ప్రగతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నుండి ఇద్దరు, లూథరన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నుండి ఇద్దరు విద్యార్థులకు ఈ షైనింగ్ అవార్డ్‌లు అందజేయడం జరిగిందని, ఈ అవార్డులతో పాటు ఒకొక్క విద్యార్థికి నగదు పంపిణీ, పురస్కారం అందజేసినట్లు డివైఇఓ తెలిపారు.

# శ్రీకోదండరామునికి రూ 10,000 విలువైన గంట బహుకరించిన గ్రామస్తుడు



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్:** రాజవొమ్మంగి కమ్మరిపేట లో( రామాలయపునర్నిర్మాణం ) ఆధునికంగా నిర్మించిన కోదండ రామాలయానికి గ్రామానికి చెందిన కలిం కోట భాను ప్రకాష్ రూ 10,000 విలువైన 8 కేజీల ఇత్తడి గంటను బహుకరించారు. భాను ప్రకాష్ తల్లి నాగేశ్వరి, అమ్మమ్మ లక్ష్మి పేరు మీద ఇత్తడి గంటఇవ్వడం జరిగిందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులుభాను ప్రకాష్‌ని అభినందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. అలానే ఆలయ అభివృద్ధి పనులు ప్రారంభించామని స్థానికులు ఇరిగేషన్ అధికారి చలుమూర్తి అంజిబాబు ఆలయానికి కరెంటు పనులు చేయించుటకు సిద్ధంగా ఉన్నారని అలానే ఆలయ గోపుర నిర్మాణం కొరకు స్థానిక ఎమ్మెల్యే శిరీష భాస్కర్ ను త్వరలో కలవనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి వి ఎస్ ఎన్ గుప్తా, మిరియాల సత్యవతి, మద్దీసు అక్కయ్యమ్మ, సత్య లక్ష్మి, అచ్యుత కుమారి, వెంకటరమణ, భూముల భూలక్ష్మి, చీడి కౌసల్య, కృష్ణ కుమారి, చిన్నమ్ములు, సింహాచలం, మిరియాల గణేశ్వరి, చలుమూర్తి నాగరత్నం లింగేటి అప్పన్న బాబు, బొంతు శ్రీను, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

# జిల్లా వ్యాప్తంగా యోగాంధ్ర ర్యాలీకి విశేష స్పందన




-2100 మందితో నగరంలో యోగా పై అవగాహన ర్యాలీ
-16 వ రోజు ఉపాధి హామీ జాబ్ కార్డు దారులతో యోగా సాధనకు ఏర్పాట్లు -జేసీ చిన్న రాముడు

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** యోగా సాధన చేయడం ప్రతి ఒక్కరూ అలవాటుగా మార్చుకోవాలనీ, ప్రజల్లో అవగాహన కల్పించే విధానంలో జిల్లా నుంచి సచివాలయ స్థాయి వరకు ర్యాలీ నిర్వహించినట్లు జిల్లా యోగాంధ్ర నోడల్ అధికారి జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు పేర్కొన్నారు. సోమవారం ఉదయం స్థానిక వై జంక్షన్ నుంచి దేవిచౌక్ వరకు తిరిగి వై జంక్షన్ కు 15 వరోజు యోగాంధ్ర కార్యక్రమం భాగంగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జేసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు మాట్లాడుతూ, యోగా సాధనతో మెదడు ప్రశాంతంగా ఉండడమే కాకుండామనసుప్రశాంతంగా ఉంటుందన్నారు. మన ఆరోగ్యం మన బాధ్యత వహించాల్సి ఉంటుందని, ఆదిశలో ప్రజల్లో చైతన్యం తీసుకుని రావడం కోసం నెల రోజుల పాటు వివిధ ప్రాంతాల్లో యోగా సాధన కార్యక్రమం చేపట్టడం జరుగుతోందన్నారు. ఇందులో భాగంగా సోమవారం సుమారు 2100 మందితో నగరంలో ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. జూన్ 10 మంగళవారం ఆర్ట్స్ కళాశాల సమీపంలో గ్రాంట్ ట్రంక్ రహదారి పై ఉపాధి హామీ జాబ్ కార్డు దారులలో యోగంధ్రా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. ఈ సాధన కార్యక్రమం లో అన్ని వర్గాల, రంగాల వారినీ కలుపుకుని వెళ్ళడం జరుగుతోందని పేర్కొన్నారు. ఈ యోగా సాధన కార్యక్రమం లో విద్యుత్ సంస్థ సూపరింటెండెంట్ ఇంజనీర్ టి. తిలక్ కుమార్, వైద్యాధికారి డాకోమలి, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవరావు, ఎల్‌డిఎమ్ డివి ప్రసాద్, ఆయుష్ వైద్యులు డాక్టర్ కె సీహెచ్ రమేష్, ఆయుష్ నోడల్ అధికారి పి. కేజియా, వైద్యాధికారులు , వయో వృద్ధులు, వైద్య ఆరోగ్య సిబ్బంది ఆశా వర్కర్లు, ఆరోగ్య మిత్రాలు, నర్సులు , పలు శాఖలకు చెందిన ఉద్యోగులు, బ్రహ్మ కుమారి సిస్టర్స్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థిని చదువుకు రూ.10 వేలు ఆర్థిక సహాయం



**ఆలమూరు, మేజర్ న్యూస్ :** ఈ రోజుల్లో పుట్టినరోజు అంటే ఎంతో హంగామాగా చేసుకుంటున్నారు. అయితే ఆలమూరు మండలం చెముదులంక ఎస్‌టిఎస్‌ఎన్‌ఎం జిల్లా పరిషత్ హై స్కూల్ పూర్వ విద్యార్థి,తాడేపల్లిగూడెంలో వ్యాపారస్తుడు దూలం శ్రీనివాసు ఓ అమ్మాయి చదువుకు రూ. 10 ఆర్థిక సహాయం చేసారు. సోమవారం తన పుట్టినరోజు సందర్భంగా ఆ అమ్మాయి పుస్తకాలు కొనుగోలుకు అందించారు. పదో తరగతిలో 220 మంది విద్యార్థులు గాను బడుగువానిలంక గ్రామానికి చెందిన రమాదేవి 564 మార్కులతో స్కూల్ మొత్తానికి రెండో స్థానంలో నిలిచింది. అయితే ఇంట్లో ఆర్థిక ఇబ్బందుల వల్ల చదువు ఆపేసే పరిస్థితి. తండ్రి చిన్నప్పుడే మృతి చెందడం, తల్లి కూలి పనికి వెళ్లడంతో పై చదువులు చదువుకునే అవకాశం లేదు. అయినప్పటికీ ఆ అమ్మాయి చదువుపై ఉన్న ఆసక్తితో పాలిటెక్నిక్ కు దరఖాస్తు చేయగా సూరంపాలెం ఆదిత్య కళాశాలలో డిప్లమో కంప్యూటర్ ఇంజనీరింగ్ ఉచిత సీటు లభించింది. అయితే కాలేజీ బస్సు కు రూ. 27 వేలు, పుస్తకాలు, యూనిఫామ్స్ కి రూ.25 వేలు ఖర్చు పెట్టే ఆర్థిక స్థోమత లేదు. ఈ విషయం తెలుసుకున్న శ్రీనివాస్ తన పుట్టినరోజు సందర్భంగా ఆ గ్రామ మాజీ ఎంపీటీసీ పాలూరు గోవిందరావు,దూలం తేజ, బండారు చిన్న చేతుల మీదుగా ఈ సహాయం అందించారు.

# జిల్లాలో మీకోసంలో వచ్చిన ప్రతి ఒక్క అర్జీని సత్వర పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటాం

-సోమవారం పిజిఆర్ఎస్ లో 159 అర్జీలు స్వీకరణ
-డీఆర్వో టి.సీతారామ మూర్తి

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** జిల్లాలో మీకోసంలో వచ్చిన ప్రతి ఒక్క అర్జీని సత్వర పరి ష్కార దిశగా చర్యలు తీసుకుంటామని , సోమవారం ప్రజల నుంచి 159 అర్జీలను స్వీకరించడం జరిగిందనీ జిల్లా రెవెన్యూ అధికారి టి.సీతారామమూర్తి తెలిపారు. సోమవారం ఉదయం స్థానిక కలెక్టరేట్‌లో డీ ఆర్వో టి సీతా రామమూర్తి, డిఎల్ డి వో లు పి వీణా దేవి, ఏ.స్త్రీవా రెడ్డి, డిఎస్పీ కే రమేష్ బాబు ఇతర జిల్లా అధికారులు తదితరులుఅర్జీలను స్వీకరించడంజరిగింది.ఈ సందర్భంగా డీఆర్వో టీ.సీతారామ మూర్తి మాట్లాడుతూ ప్రజలకు పాలనను మరింత చేరువ చేయడానికి , వారి సమస్యల పరిష్కార దిశలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను ప్రవేశపెట్టిందన్నారు. ఆ దిశలో ప్రభుత్వం నిర్దేశించిన అసయ సాధన, మెరుగైన పనితీరు చూపాలని, ప్రతి ఒక్కరూ అంకిత భావం, జవాబుదారి తనంతో సేవలందించాలని జిల్లా కలెక్టర్ పలు సందర్భాల్లో స్పష్టం చేశారన్నారు. అర్జీదారుల సంతృప్తే కొలమానంగా అధికారులు అత్యంత నాణ్యత ప్రమాణాలతో అర్జీలను పరిష్కరించాలని పేర్కొన్నారు. అదే అంశం పై పునరావృతం కాకుండా అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. అర్జీదారులు డివిజన్



స్థాయి, మండల స్థాయి సమస్యలను మండల స్థాయి లోనే అందించి పరిష్కార మార్గాలు పొందాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గ దర్శకాలను అనుసరించి ప్రజలు నుంచి స్వీకరించిన అర్జీలను హేతుబద్ధత కలిగి పరిష్కారం చూపాలన్నారు. పరిష్కారం అయ్యే అర్జీలు కేటగిరి వారీగా గుర్తించి నిర్దిష్ట సమయంలో తగిన పరిష్కారం చూపాలన్నారు.ప్రజా సమస్యల పరిష్కార వేది క ద్వారా స్వీకరించిన అర్జీలతో పాటు, మీ సేవా పోర్టల్, 1100 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా వొచ్చే అర్జీలను అంతే ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అర్జీ దారులకు తెలియ చేశారు.

# పెద్దాపురం మండలంలో 75శాతం రేషన్ పంపిణీ- తహశీల్దార్



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, పట్టణ పరిధిలో గల 54 రేషన్ డిపోలలో ఇప్పటివరకు 75శాతం రేషన్ పంపిణీ చేసినట్లు తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె తెలుపుతూ ప్రతీ నెల 1వ తేది నుండి 15వ తేది వరకు రేషన్ డిపోల వద్ద ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుండి 8 గంటల వరకు నిరంతరం రేషన్ సరుకులు బియ్యం, పంచదార పంపిణీ చేయడం జరుగుతుందని, కావున కార్డుదారులు రేషన్ సరుకులను తీసుకోవలసినదిగా ఆమె తెలిపారు. అలాగే 65 సం.లు దాటి వృద్ధులకు, దివ్యాంగులకు రేషన్ సరుకులు ఇంటి వద్దకు డెలివరీ చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు.

## దివిలిలో యోగాంధ్ర ర్యాలీ- పాల్గొన్న సిబ్బంది

**పెద్దాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** పెద్దాపురం మండలం, దివిలి గ్రామంలో జిల్లా, మండల అధికారుల ఆదేశాల మేరకు యోగాంధ్రలో భాగంగా సోమవారం ఉదయం పంచాయతీ సెక్రటరీ నక్కా సత్యనారాయణ ఆధ్వర్యంలో యోగాంధ్ర ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కొత్తెం కోటి పాల్గొని మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని, దానిలో భాగంగానే యోగాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఏలేశ్వరం హరిప్రియకు షైనింగ్ స్టార్ అవార్డు..



**ఏలేశ్వరం,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిభావంతులైన విద్యార్థులకు అందించే షైనింగ్ స్టార్ అవార్డు ఏలేశ్వరం శ్రీవిద్యలో విద్యను అభ్యసించిన వంకాయల హరిప్రియకు దక్కింది. సోమవారం జిల్లా కేంద్రం కాకినాడలో విద్యాశాఖ మంత్రి నారాయణ, జిల్లా కలెక్టర్ సాగిలి సన్మోహన్ చేతులమీదుగా ఈ ప్రతిభ అవార్డును హరిప్రియ అందుకుంది. ఈ సందర్భంగా శ్రీ విద్యా సంస్థ అధినేత టీవీ వేణి ప్రిన్సిపల్ దమయంతి మాట్లాడుతూ తమ విద్యాసంస్థలో 591 మార్కులు సాధించి నియోజకవర్గంలోనే మొదటి సాధించి మిగిలిన విద్యార్థులకు మార్గదర్శకంగా నిలిచిందన్నారు. తమ విద్యాసంస్థలో ప్రతిష్టాత్మక షైనింగ్ స్టార్ అవార్డును పొందిన వంకాయల హరిప్రియ ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ విజయబాబు, హెడ్మాస్టర్ జి.శ్రీకాంత్ ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని శిక్షించి తీరాలి

**తొండంగి,మేజర్‌న్యూస్ :** కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం తొండంగి మండలం తొండంగి మండలానికి చెందిన మహిళా మండలి సభ్యులం. ఇటీవల సాక్షి న్యూస్ చానల్ లో ప్రసారమైన ఓ చర్చా కార్యక్రమంలో జర్నలిస్ట్ వీవీఆర్ కృష్ణంరాజు, అమరావతి ప్రాంత మహిళలను కించపరిచే విధంగా "అమరావతి అనేది వేశ్యాల రాజధాని" అనే అమర్యాదపూరితమైన వ్యాఖ్యలు మహిళల గౌరవాన్ని, ఆత్మాభిమానాన్ని తీవ్రంగా దెబ్బతీశాయి.

అమరావతి ప్రాంతానికి చెందిన అనేక మంది మహిళలు తమ భూములను రాష్ట్ర రాజధాని కోసం త్యాగం చేశారు. అటువంటి మహిళలపై చేసిన ఈ వ్యాఖ్యలు అవమానకరంగా ఉన్నాయి. మీడియా స్వేచ్ఛ పేరుతో మహిళల పట్ల ఇలాంటి తక్కువ స్థాయి వ్యాఖ్యలు చేయడం సహించదగినది కాదు.ఈ వ్యాఖ్యలు ఎటువంటి మానవీయ విలువలకు తలవంచేలా ఉన్నందున, సాక్షి చానల్ మరియు ఆకార్యక్రమం పబ్లిషర్‌పై ఫిర్యాదు నమోదు చేసి, తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మేము కోరుతున్నాం.అలాగే, మహిళల గౌరవాన్ని కించపరిచే విధంగా ప్రసారమైన ఈ కార్యక్రమంపై సాక్షి చానల్ బహిరంగంగా క్షమాపణ చెప్పాలి.

# స్వర్ణాంధ్ర విజన్ -2047 కార్యాచరణ ప్రణాళిక అమలుకు అడుగులు



### – మంత్రి నిమ్మల, మంత్రి దుర్గేష్

**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్** : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వం, దిశా నిర్దేశంలో శాసనసభ్యులకు ప్రతి నియోజకవర్గ స్థాయిలో ఒక కార్యాలయాన్ని ఏర్పాటు చేసి,తగిన మానవ వనరులు అందుబాటులోకి తీసుకుని రావడం,అందులోమమ్మల్ని భాగస్వామ్యం చేయడం అభినందనీయం, స్ఫూర్తి దాయకంఅనిజిల్లా ఇంచార్జి, జలవనరుల శాఖ మంత్రి డా. నిమ్మల రామా నాయుడు, జిల్లా మంత్రి, రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ లు పేర్కొన్నారు. సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమరావతి నుంచి నిర్వహించిన డివిఏపీ కార్యక్రమాన్ని లాంఛనంగా 175 నియోజక వర్గాల పరిధిలో ప్రారంభించి అనంతరం స్థానిక ప్రజాప్రతినిధులు, కలెక్టర్లు, మేధావి వర్గంతో సీఎం ముఖాముఖి నిర్వహించి, వారి ఆలోచనలు పంచుకోవడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ మంత్రి నిమ్మల రామానాయుడు, మంత్రికందుల దుర్గేష్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ధేశించిన విధంగా తూర్పుగోదావరి జిల్లాలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో నియోజకవర్గ, మండల విజన్ కార్యాచరణ ప్రణాళికలు రూపొందించుకొని అమలు చేస్తామని వెల్లడించారు. స్వర్ణాంధ్ర విజన్-2047 కార్యాచరణ ప్రణాళికపై సీఎం చంద్రబాబు నాయుడుతో జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి కందుల దుర్గేష్ పలు అంశాలను వివరించారు. తూర్పుగోదావరి జిల్లా అభివృద్ధికి సంబంధించిన ప్రాధాన్యత అంశాలను ప్రాతిపదికగా తీసుకొని క్షేత్రస్థాయిలో కార్యాచరణ ప్రణాళికలను అమలు చేస్తామని సీఎంకు తెలిపారు. యువత, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు విద్యార్థుల ద్వారా ప్రతిపాదించే నూతన ఆవిష్కరణలకు ఆర్థిక, సాంకేతిక చేయూతనిచ్చే రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ జిల్లాలో ప్రారంభానికి సిద్ధంగా ఉందన్నారు. అదేవిధంగా రాజానగరంలో 300 ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేయడానికి అవసరమైన స్థలం అందుబాటులో ఉందన్నారు.జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ, ప్రాంతీయ స్థాయిలో స్వర్ణఆంధ్ర లక్ష్యాల (నీటి భద్రత, పేదరికం తగ్గింపు, నైపుణ్యాభివృద్ధి వంటివి) అమలును పర్యవేక్షించడానికి ప్రతిజిల్లాలో జిల్లా విజనరీ కార్యాచరణ ప్రణాళిక (డివిఎపి) యూనిట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లా స్థాయిలో, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల స్థాయిలో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేశామని సోమవారం నుంచి కార్యకలాపాలను ప్రారంభించినట్లు తెలిపారు. డివిఎపి కోసం సిబ్బందిలో గ్రామ/వార్డు సచివాలయాల నుండి నియామకాలు – విఆర్‌వో లు, ప్రణాళిక కార్యదర్శులు, సర్వే సహాయకులు నియమించినట్లు తెలిపారు.కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డా. నిమ్మల రామానాయుడు, జిల్లా మంత్రి, రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్, జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాముడు, నన్నయ్య యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఎస్.ప్రసన్న శ్రీ తదితరులు పాల్గొన్నారు.

---

# ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ



### – పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతనివ్వాలి– జిల్లా ఎస్పీ

**కాకినాడ,మేజర్‌న్యూస్** : పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతనివ్వాలని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. కార్యక్రమమునకు 59 మంది ఫిర్యాదుదారులు హాజరై తమ సమస్యలను జిల్లా ఎస్పీకి స్వయంగా తెలియచేసుకున్నారు. ప్రజల నుండి జిల్లా ఎస్పీ నేరుగా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను అడిగితెలుసుకుని, సంబంధిత పోలీస్ అధికారులతో నేరుగా మాట్లాడి, సకాలంలో సమస్యలు పరిష్కరించవలసిందిగా ఆదేశాలు, సూచనలు ఇచ్చారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లలోను, సర్కిల్ కార్యాలయాలలోను, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చునని, ఆఫిర్యాదులనుప్రజాసమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదులు గానే పరిగణించి, సకాలంలో సత్వర న్యాయం చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

---

# ఐఈడి బాంబు పేలి అడిషనల్ యస్‌పి మృతి





### – డియస్‌పి, సిఐకి గాయాలు

**చింతూరు,మేజర్‌న్యూస్** : ఛత్తీస్‌గడ్ రాష్ట్రంలో ఐఈడి బాంబుపేలి సోమవారం ఒక అడిషనల్ యస్.పి ఆకాశరావ్ మృతి చెందాడు. వివరాలలోకి వెళితే సుకుమా జిల్లా కుంట తహసీల్ కేంద్రానికి కేవలం 3 కిలోమీటర్‌ల దూరంలో వున్న చిక్కవారి గూడెం గ్రామం పక్కన గుట్టపై శ్రీహరి అనే కాంట్రాక్టర్‌కు చెందిన పోక్లైన్ ను ఆదివారం రాత్రి మావోయిస్టులు దగ్ధం చేశారు. పోతూ పోతూ పోలీసులను అంతం చేయడానికి ఒక ఐఈడి అమర్చారు. ఈ విషయం తెలుసుకున్న కుంట అడిషనల్ యస్‌పి ఆకాశరావు, డియస్‌పి భాను ప్రతాప్ సింగ్, సిఐ సోనల్ గోయల్ సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలిస్తుండగా అడిషనల్ యస్‌పి ఆకాశరావ్ పొరపాటుగా కాళ్ళు ఐఈడిపై వేశారు. ఒక్కసారిగా బాంబు పేలడంతో రెండు కాళ్ళు నుజ్జు ఐయిపోయాయి. దాంతో స్పాట్‌లోనే ప్రాణాలు పోయాయి. మావోయిస్టులు 8 రౌండ్లు కాల్పులు కూడా జరిపినట్టు సమాచారం. అనంతరం మృతదేహాన్ని కుంట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. డియస్‌పి భాను ప్రతాప్ సింగ్, సిఐ సోనల్ గోయల్‌కి గాయలైనాయి. వారిని తొలుత కుంట ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్సలు నిర్వహించి రాజధాని రాయ్‌పూర్‌కు తరలించారు. ఈ సంఘటన అనంతరం సంఘటన స్థలంలో బాంబు ప్రూఫ్ యంత్రంతో ఆ ప్రాంతమంతా తనిఖీ, విస్తృతంగా కుంబింగ్ నిర్వహిస్తున్నారు. మావోయిస్టు చర్యలను నిరసిస్తూ కుంటలో సోమవారం స్వచ్ఛందంగా వ్యాపారులు బంద్ పాటించారు.

---

# పెరవలిలో యోగాంధ్ర మాస్ ర్యాలీ

### –పాల్గొన్న ఎంపీపీ, ఎంపీడీవో, తాసిల్దార్ ఇతర అధికారులు ప్రజా ప్రతినిధులు

**పెరవలి,మేజర్‌న్యూస్** : యోగ డే సన్నాహక కార్యక్రమాల్లో భాగంగా పెరవలి మండల కేంద్రంలో అధికారులు ప్రజాప్రతినిధుల భాగ స్వామ్యంతో యోగాంధ్ర మాస్ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. పెరవలి మండల పరిషత్ అధ్యక్షుడు కార్చర్ల సీతారాం ప్రసాద్, ఎంపీడీవో కోడూరి ఉమా రాజ్యలక్ష్మి పద్మజ, తాసిల్దార్ డి అచ్చుతకుమారి, ఈవోఆర్డి సిహెచ్ వెంకటరమణ రెవిన్యూ ఇన్స్పెక్టర్ పులిదిండి పావని ఇతర అధికారులు సహా మండల తెదేపా అధ్యక్షుడు అతికాల కృష్ణమ్మ తెదేపా మాజీ అధ్యక్షుడు సలాది కృష్ణమూర్తిల ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో ఎంపీటీసీ లు బొక్కే వెంకటేశ్వర్లు రాపాక ప్రమీల రాణి తదితర ప్రజాప్రతినిధులు కూటమి నాయకులు, అధికారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

---

# సమగ్ర ప్రతిపాదనలు రూపొందించాలి



**అమలాపురం, మేజర్ న్యూస్** : కొబ్బరి విలువ ఆధారిత పరిశ్రమల స్థాపనకై నాబార్డు, జిల్లా లీడ్ బ్యాంకు, జిల్లా పరిశ్రమల కేంద్రం జిల్లా ఉద్యాన శాఖ అధికారులు కేరళలోని తిరుపూర్ పారిశ్రామికవేత్తల సమ న్వయంతో సమగ్ర ప్రతిపాదనలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ నందు కేరళలోని కన్నూర్, పొల్లాచి, తిరుప్పూరు కోయంబత్తూరులోని పరిశ్రమల మేనేజింగ్ డైరెక్టర్ రవి ఐకాల్, ఎన్.ఆర్.కే. పరిశ్రమల ఎండి శాస్త్రవేత్త వేణుగోపాల్, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ డిఆర్డిఏ పీడీలతో కొబ్బరి విలువ ఆధారిక పరిశ్రమల ఏర్పాటు ఉత్పత్తుల తయారీ విధానాలు, స్థానికంగా ఉన్న అవకాశాలు సాధ్యసాద్యాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు రకాల ఉత్పత్తులైన కొబ్బరి పౌడర్, పాలు, కొబ్బరి ఫ్లేవర్ వాటర్ తయారీ, కేరళ స్పెషల్ స్వీట్ తయారీ అంశాలపై స్థానికంగా పెట్టుబడిదారులను రైతు ఉత్పత్తిదారుల సంఘాలతో సంప్రదించి పరిశ్రమల ఏర్పాటుకై నాబార్డ్ ఎల్డీఎం సిడి ఉద్యాన శాఖల సమన్వయంతో స్థానికంగా పరిశ్రమలను ప్రోత్సహించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు. కొబ్బరిలో విలువ ఆధారిత ఉత్పత్తులతోపాటు విదేశాలకు ఎక్కువగా ఎగుమతి అవుతున్న ఉత్పత్తులు, వాటి డిమాండ్‌పై ఆరా తీశారు. కేరళ వారు తయారు చేసే ఉత్పత్తులు తయారీకై స్థానికంగా స్థల సేకరణ పెట్టుబడి అంశాలపై ఆయన చర్చించారు. ఎన్నో రకాల ఉత్పత్తులు తయారు చేసే సామర్థ్యాలపై వారి ద్వారా ఆరా తీశారు. తిరుప్పూరు పరిశ్రమ నుంచి విదేశాలకు కొబ్బరి విలువ ఆధారిత ఉత్పత్తుల ఎగుమతి, మార్కెటింగ్ అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎల్డీఎం కేశవ వర్మ, డిఆర్‌డిఏ పిడి జయ చంద్ర గాంధీ తదితరులు పాల్గొన్నారు.

# రావులపాలెంలో యోగాంధ్ర ర్యాలీ



**రావులపాలెం, మేజర్ న్యూస్** : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా మండల క్రేంద్రమైన రావులపాలెంలో సోమవారం ర్యాలీ నిర్వహించారు. ఆ గ్రామ సర్పంచ్ తాడేపల్లి నాగమణి అధ్యక్షతన జరిగిన ఈ ర్యాలీలో పార్టీలకతీతంగా నాయకులు, అధికారులు, గ్రామస్తులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. యోగా ఆరోగ్యానికి ఎంత అవసరమా తెలియజేసే నినాదాలు చేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన సమావేశంలో ఎంపీడీవో ఇ. మహేశ్వరరావు మాట్లాడుతూ ఈనెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఈ యోగా యొక్క ప్రాధాన్యతను ప్రతి ఒక్కరికి తెలియజేసినందుకు ప్రభుత్వం నెల రోజులపాటు కార్యక్రమాలు రూపొందించింద న్నారు. శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో దోహదపడే ఈ యోగా పై ప్రజల్లో చైతన్య తీసుకురావడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అందువల్ల పాలకులు, ప్రజలు యోగా యొక్క ప్రయోజనాలను ప్రతి ఒక్కరికి తెలియజేయడానికి కృషి చేయాలని సూచించారు.ఈ ర్యాలీలో జడ్పిటిసి కుడిపూడి శ్రీనివాస్, ఉప సర్పంచ్ గొలుగూరి మునిరెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో జి.కృష్ణ, పంచాయతీ కార్యదర్శి ఎల్.దుర్గా ప్రసాద్, కూటమి నాయకులు చిలువూరి సతీష్ రాజు, గుత్తుల పట్టాభి రామయ్య, అంబటి కిషోర్, తమలంపూడి రామకృష్ణారెడ్డి, కోట రమణీదుర్గ తదితర నాయకులు, గ్రామపంచాయతీ, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.